E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 188 (కాంప్లిమెంటరీ కాపీ) 9-4 - 2024 పేజీలు : 12

Digital Edition

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



## ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రేపటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభమవుందని..

ఈ కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, కోరికలు నెరవేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. వివరాలు 2లో



## ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఉగాది తోడ్పడాలి : భట్టి విక్రమార్క

రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి క్రోధినామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు. 'షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది.. తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు. వివరాలు 2లో



## దిగొచ్చిన మెట్రో..
# ఆఫర్స్ ఇస్తున్నట్టు వెల్లడి

హైదరాబాద్ మెట్రో రైల్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. 'హాలిడే కార్డ్', 'సూపర్ ఆఫ్ పీక్ అవర్' ఆఫర్లను పూర్తిగా తొలగిస్తున్నట్లు హైదరాబాద్ మెట్రో ఇటీవలే ప్రకటించింది. దీంతో ఆ కార్డుదారులు నిరాశకు గురయ్యారు. తాజాగా ఉగాది పండుగ సందర్భంగా ఈ కార్డు సేవలను మళ్లీ పొడిగించాలని నిర్ణయించినట్లు హైదరాబాద్ మెట్రో ప్రకటించింది.

ప్రజల నుంచి వచ్చిన స్పందన ఆధారంగా సూపర్ సేవర్ మెట్రో హాలిడే కార్డ్, మెట్రో స్టూడెంట్ పాస్, సూపర్ ఆఫ్ పీక్ అవర్ ఆఫర్ ను మరో 6 నెలల పాటు పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. ప్రజలకు మేలు చేసే సేవలను అందించేందుకు మెట్రో ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపింది. ఎక్కువ మంది ప్రజలు మెట్రోలో ప్రయాణించేలా ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యం అని మెట్రో రైల్ తెలిపింది.

## ఎమ్మెల్సీ కవితకు బిగ్ షాక్..




హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిగ్ షాక్ తగిలింది. ఈ కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఇప్పటికే వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు ఇవాళ తీర్పు వెలువరించింది. ఇక, 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా ప్రస్తుతం కవిత ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

## తప్పిన ప్రమాదం



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. రేవంత్ రెడ్డి కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూజర్ కారు టైర్ పంక్చర్ అయి పేలిపోయింది. కారు సడెన్‌గా ఆగిపోయింది. దీంతో పోలీసులు ఉలిక్కిపడ్డారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్తున్న సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. కాన్వాయ్‌లో వెళ్తున్న నాయకులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఉగాది తోడ్పడాలి : భట్టి విక్రమార్క

రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి క్రోధినామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు. 'షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది.. తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు. ఈ క్రోధి నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలి' అని అభిలాషించారు. ఈ క్రోధినామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసినందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలన్నారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రేపటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభమవుందని.. ఈ కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, కోరికలు నెరవేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని సీఎం రేవంత్ అభిలషించారు. నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# జనసేనకు చిరంజీవి రూ.ఐదు కోట్ల విరాళం



ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆదివారం పిఠాపురం నియోజకవర్గం నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. ఈ తరుణంలో శివార్లలోని ముచ్చింతల్లో నిర్విరామంగా షూటింగ్ జరుపుకుంటున్న చిరంజీవి 'విశ్వంభర' షూటింగ్ లొకేషన్ కు వెళ్లాడు. మరో సోదరుడు నాగబాబుతో కలిసి లొకేషన్‌కు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు చిరంజీవి ప్రేమపూర్వక స్వాగతం పలికారు.

ఆ సమయంలో చిరంజీవి స్వయంగా ఐదు కోట్ల రూపాయల విరాళాన్ని తన సోదరుడికి చెక్కు రూపంలో అందజేశారు. అన్న చేతుల మీదుగా చెక్కు తీసుకున్న పవన్ కళ్యాణ్ వెంటనే ఆయన కాళ్లకు మొక్కారు. పాదాబివందనం చేసుకుని హత్తుకున్నారు. చిరంజీవి ఆశీస్సులు అందుకున్న పవన్ కళ్యాణ్ భావోద్వేగానికి గురయ్యారు.

పార్టీ స్థాపించి పదేళ్లు పూర్తవుతున్న తరుణంలో ఎన్నో ఏళ్లుగా అన్న చిరంజీవి గారి ఆశీర్వచనం కోసం ఎదురు చూస్తున్న పవన్ కళ్యాణ్ కి అన్నయ్య ఆశీస్సులు సంభ్రమాశ్చర్యాలు కలిగించాయి. చిరంజీవి తమ పార్టీకి రూ.5 కోట్లు విరాళం ఇచ్చినట్లు జనసేన పార్టీ అధికారికంగా ట్విట్టర్‌లో షేర్ చేసింది. ఈ సందర్భంగా మెగాస్టార్‌కి జనసేన నాయకులు, సైనికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

మెగా బ్రదర్స్ ఇలాంటి ఫ్రేమ్‌లో కనిపించడంతో సినీ అభిమానులతో పాటు సామాన్య జనం కూడా హ్యాపీగా ఫీలవుతున్నారు. స్వల్ప అస్వస్థత కారణంగా వాయిదా పడిన పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం త్వరలో పునఃప్రారంభం కానుంది. పవన్ కళ్యాణ్ తదుపరి టూర్ షెడ్యూల్ ఖరారు చేసే పనిలో జనసైనికులు ఉన్నారు.

## ఉగాది వేళ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్




హైదరాబాద్ : మెట్రో రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్. ఉగాది సందర్భంగా సూపర్ సేవర్ మెట్రో హాలిడే కార్డు, స్టూడెంట్ పాస్, సూపర్ ఆఫ్ పీక్ అవర్ ఆఫర్ కార్డులు గడువును పొడిగించింది. ఈ ఆఫర్ కార్డులపై మరో ఆరు నెలలు పాటు ప్రయాణించవచ్చని స్పష్టం చేసింది. మంగళవారం నుంచి ఈ ఆఫర్లను వినియోగించుకోవచ్చని సంస్థ వెల్లడించింది.

# జగన్ అంటేనే మోసం - అన్నపై షర్మిల గరం గరం





**వైఎస్సార్? రైతుల పక్షపాతి**
**రుణాలను మాఫీ చేశారు**
**గిట్టుబాటు ధర ఇచ్చారు**
**ఈ జగన్? సబ్బిడీలు ఆపేశారు**
**మద్య నిషేధం పక్కన పెట్టారు**
**ప్రభుత్వమే లిక్కర్ అమ్ముతోంది**
**హంతకులకు కొమ్ముకాస్తున్నారు**
**అసలు వైఎస్సార్? వారసుడేనా?**
**నేనే రాజన్న బిడ్డను.. గెలిపించండి**
**ఎంతకష్టం వచ్చినా మీ వెంటే ఉంటా**

## బ్రహ్మంగారి మఠంలో షర్మిల ప్రచారం

కడప బ్యూరో) : వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సీఎం జగన్ వారసుడే కాదని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఏపీలో ఆమె చేపట్టిన న్యాయ యాత్ర సోమవారం వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠానికి చేరింది. ఆ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. వైఎస్ పాలనతో జగన్ పాలనకు పొంతనే లేదన్నారు. భూతద్దం పెట్టి చూసినా ఆ ఆనవాళ్లు కనిపించవని చెప్పారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసు లో ఎంపీ అవినాష్‌రెడ్డి నిందితుడని సీబీఐ చెప్పిందని.. కాల్ రికార్డులు, గూగుల్ మ్యాప్స్, లావాదేవీలు ఉన్నట్లు పేర్కొందని గుర్తుచేశారు. అన్ని ఆధారాలు ఉన్నా అతడిని జగన్ కాపాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**హంతకులకు ఓటు వేయొద్దు..**

"వైసీపీ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ధరల స్థిరీకరణ అని చెప్పి జగన్ మోసం చేశారు. వైఎస్ఆర్ హయాంలో రైతు రారాజు.. ఇప్పుడు అప్పులేని రైతే లేడు. పంట నష్టం జరిగితే రూపాయి కూడా పరిహారం రావడం లేదు. డ్రిప్ వేసుకోవడానికీ అవకాశం లేకుండా సబ్సిడీలన్నీ ఆపేశారు. సంపూర్ణ మద్య నిషేధం హామీ ఇచ్చారు.. కానీ ప్రభుత్వమే విక్రయిస్తోంది. ఇష్టారీతిన అమ్ముతున్నారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. మెగా డీఎస్సీ వేస్తామని చెప్పారు. నాలుగున్నరేళ్లు నిద్రపోయి కేవలం 6 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. జగన్‌ది హత్యా రాజకీయాలు చేసే పాలన. సొంత బాబాయిని చంపిన నిందితులను కాపాడుతున్నారు. నిందితుడు అవినాష్‌కే మళ్లీ టికెట్ ఇచ్చారు. అతడు చట్టసభల్లోకి వెళ్లకూడదు. అన్యాయాన్ని ఎదురించేందుకే ఎంపీగా పోటీచేస్తున్న. న్యాయం కోసం పోరాటం ఓ వైపు.. హంతకులు మరో వైపు.. ప్రజలు ఎవరిని గెలిపిస్తారో ఆలోచించాలి. హంతకులకు ఓటు వేయొద్దు. వైఎస్ఆర్ బిడ్డను గెలిపించాలని కోరుతున్నా. ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటా" అని షర్మిల అన్నారు.

**నాన్నను చంపి.. మమ్మల్ని రోడ్ల పాల్జేశారు: వివేకానంద తనయ సునీత**

ఆడది అంటే నారీ శక్తి అని వివేకా కుమార్తె సునీత అన్నారు. తమను అలాగే పెంచారని చెప్పారు. షర్మిలతో కలిసి బస్సుయాత్రలో పాల్గొని ఆమె మాట్లాడారు. "తప్పు అంటే తప్పు అని చెప్పే మనస్తత్వం మాది. వివేకాను ఎవరు హత్య చేశారో అందరికీ తెలుసు. న్యాయం కోసం పోరాడుతున్నాం. ఆయన్ను చంపి మమ్మల్ని రోడ్డు పాల్జేశారు. షర్మిలను ఎంపీగా చూడాలనేది వివేకా కోరిక. ప్రజలు భారీ మెజారిటీతో ఆమెను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్న" అని సునీత అన్నారు.

## గిరిజనుల హక్కులను కాపాడడంలో మోడీ ఫెయిల్: కాంగ్రెస్ నేత జైరాం రమేశ్

ఢిల్లీ: మోడీ ఛత్తీస్‌గఢ్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని గిరిజనుల హక్కులను కాపాడటంలో మోడీ విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్రానికి ప్రధాన ఆధారంగా పరిగణించబడే దట్టమైన, జీవవైవిధ్యం అధికంగా ఉండే హస్దియో అటవీ ప్రాంతానికి బీజేపీ, వారికి అత్యంత మిత్రుడైన అదానీ నుంచి ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ అడవిని రక్షించడానికి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఈ అడవిలో 40 బొగ్గు బ్లాకులను రద్దు చేసినట్టు గుర్తు చేశారు. కానీ బీజేపీ అధికారంలోకి వచ్చాక అదానీకి చెందిన కంపెనీతో మైనింగ్‌ను పున:ప్రారంభించిందని ఆరోపించారు. ఆదివాసీ సంఘాల నుంచి తీవ్రమైన నిరసనలు ఎదురైనప్పటికీ వాటిని కేంద్రం పట్టించుకోలేదని తెలిపారు

## ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై కోర్టు తీర్పు..



హైదరాబాద్: ఇవాళ కవిత మధ్య%శీ%తర బెయిల్ పై తీర్పు ఇవ్వనుంది కోర్టు. తన చిన్న కొడుకు పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ కోరుతూ కోర్టును ఆశ్రయించింది కవిత. గత గురువారం నాడు కోర్టులో ముగిశాయి వాదనలు. కవిత మధ్యంతర బెయిల్ పై తీర్పు రిజర్వ్ చేసింది స్పెషల్ కోర్ట్. ఇక ఇవాళ ఉదయం 10:30 గంటలకు తీర్పు ఇవ్వనుంది రౌస్ అవెన్యూ కోర్ట్ జడ్జి కావేరి బవెజా. కవితకు లిక్కర్ కేసులో బెయిల్ ఇవ్వద్దని కోర్టు ముందు వాదనలు వినిపించిన ఈడీ%ా% కవితకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలు తారుమారు చేసే ప్రమాదం ఉందని తెలిపింది. లిక్కర్ కేసులో కవిత కీలకంగా ఉన్నారు%ా%.డిజిటల్ ఆధారాలను కవిత ధ్వంసం చేసిందని ఈడీ వెల్లడించింది. ఆమ్ ఆద్మీ పార్టీకి హవాలా రూపంలో 100 కోట్ల ముడుపులు ఇచ్చారని%ా% ఇండో స్పిరిట్ లో అరుణ్ పిళ్ళై ద్వారా కవిత 33 శాతం వాటా పొందిందని ఆరోపణలు ఉన్నాయి.

## బెంగాల్ దంగల్! -మోదీ వర్సెస్ దీదీ



పశ్చిమబెంగాల్‌లో రాజుకున్న అగ్గి

హీట్ పెంచిన ఎన్నికల ప్రచారం

దోపిడీ, అవినీతిపరులకు టీఎంసీ అండగా ఉందన్న మోదీ

అంతే ఘాటుగా రిప్లయ్ ఇచ్చిన మమత

అవనీతి, హింసకు లైసెన్స్ కావాలని మోదీ కోరిక

సెంట్రల్ ఏజెన్సీలతో ప్రతిపక్షాలపై దాడులు

తొలి విడత ఎన్నికలకు కేంద్ర బలగాల రాక

పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులపై దాడుల ఘటన పొలిటికల్ హీట్ పెంచుతోంది. దోపిడీ, అవినీతి చేసే వారిని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కాపాడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ ఫైర్ అయ్యారు. దీనిపై టీఎంసీ ఘాటుగా స్పందించింది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని భావిస్తున్న మోదీ భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రికార్డును సమం చేయాలని భావిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల ద్వారా అవినీతి, హింసకు లైసెన్సు కావాలని కోరుతున్నారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలను దూరంగా ఉంచేందుకు సెంట్రల్ ఏజెన్సీలను ఉపయోగించి బెదిరింపులకు పాల్పడుతోందని ఫైర్ అయ్యారు సీఎం మమతా బెనర్జీ.

**ఇన్వెస్టిగేషన్ టీమ్ వాహనం ధ్వంసం..**

2022 భూపతినగర్ పేలుడు కేసు దర్యాప్తునకు సంబంధించి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ బృందం విచారణకు వెళ్లిన సమయంలో వాహనాన్ని ధ్వంసం చేయడంతో పాటు ఓ అధికారిని గాయపరిచారని ఆరోపించారు. తెల్లవారుజామున దర్యాప్తు సంస్థ అధికారులు గ్రామంలోకి ప్రవేశించడంతో ఆత్మ రక్షణ కోసం గ్రామస్థులు దాడికి పాల్పడ్డారని మమతా చెప్పుకొచ్చారు

**%తొలివిడత ఎన్నికలకు కేంద్ర బలగాల రాక..**

బెంగాల్ లో జరిగే తొలి విడత ఎన్నికల కోసం భద్రతా బలగాలు రాష్ట్రానికి రానున్నాయి. మొదటి విడతలో దేశ వ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగనుండటం వల్ల తర్వాతి దశల్లో ఎన్నికలు జరిగే ప్రాంతాల నుంచి పోలీసు బలగాలను రాష్ట్రానికి రప్పించనున్నారు. తెలంగాణ, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి భద్రతా సిబ్బంది రానున్నారు. భూపతినగర్ ఘటనతో ప్రభుత్వం అప్రమత్తమైంది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనుంది.

## సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల ధర్నా



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 8

మంథని మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల హాస్టల్ విద్యార్థులు ధర్నాకు దిగారు మంథని కాటారం ప్రధాన రహదారిపై బటాయించారువెంకటాపూర్ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థులు హాస్టల్ నందు వసతులు కల్పించాలని సోమవారం ఉదయం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. విద్యార్థులు మాట్లాడుతూ... హాస్టల్ నందు బాత్రూం లో సరిగ్గా లేవని కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ ఐ వెంకటకృష్ణ ధర్నా దగ్గరికి చేరుకొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడంతో విద్యార్థులు రాస్తారోకో విరమించారు.

## నిరాధికారికంగా కాంగ్రెస్ పార్టీ ప్రమేయం లేకుండా తమకు తాము కృత్రిమంగా పదవులను సృష్టించుకోవడంపై అసహనం


బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య పున్నారెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎవరి దారి వారిదే అన్నట్టు కాంగ్రెస్ పార్టీ యొక్క విలువలను తుంగలో తొక్కుతూ అధికారికంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి పదవులను ఏమాత్రం లెక్క చేయకుండా నిరాధికారికంగా సొంత నిర్ణయాలు తీసుకొని అసలు కాంగ్రెస్ పార్టీతో ఎటువంటి సంబంధం లేకుండా పదవులను సృష్టించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కుత్బుల్లాపూర్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య పున్నారెడ్డి. ఎవరైనా సరే సొంత నిర్ణయాలు తీసుకొని కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రోటోకాల్ ని గౌరవించకుండా పార్టీ ఇచ్చినటువంటి పదవులను అగౌరవపరిచినట్లయితే వారి యొక్క పేర్లు పార్టీ పెద్దలు దృష్టికి తీసుకువెళ్లి డిస్ప్లినరి యాక్షన్ తీసుకునే విధంగా చేస్తానని తెలియజేసిన కుత్బుల్లాపూర్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య పున్నారెడ్డి.

## స్థానికేతరులైన కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులకు మన సమస్యలు ఎలా తెలుస్తాయి



-బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ...

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అధ్యక్షతన సోమవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 132- జీడిమెట్ల డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎంపీ అభ్యర్థి రావిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వారి భవిష్యత్తు కోసం అనునిత్యం పాటుపడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అయితే ప్రజా సంక్షేమాన్ని పక్కకు పెట్టి కుర్చీ కోసం రాజకీయాలు చేసే పార్టీలు కాంగ్రెస్ బిజెపి లు అని అన్నారు. ఇలాంటి పార్టీలను మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడగొట్టి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.


అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ మాట్లాడుతూ వ్యాపారాలు చేసుకుని బిజెపి కాంగ్రెస్ నాయకులకు ప్రజల సమస్యలు పట్టవని పార్టీలకతీతంగా గత 25 ఏళ్లుగా సామాజిక కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్న రాగిడి లక్ష్మారెడ్డి లాంటి నాయకుడు ఎంపీగా ఉంటే సంక్షేమంతో పాటు అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు.

ఈ విషయాన్ని ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించే విధంగా ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి కుంట సిద్ది రాములు సుధాకర్ గౌడ్ నరేందర్ రెడ్డి సమ్మయ్య నేత గుమ్మడి మధుసూదన్ రాజు కాలే నగేష్ కాలే గణేష్ జ్ఞానేశ్వర్ విజయ్ హరీశ్ నదిమ్ రాయ్ రాముడు యాదవ్ మల్లేశం మహిళ నాయకురాలు అరుణ ఇంద్రారెడ్డి పద్మ కల్పనా శ్రీదేవి రెడ్డి విల్లారెడ్డి జార్జ్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## గృహ యజమానులు,ఇంటిపన్ను చెల్లించండి5% డిస్కౌంట్ పొందండి




ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్/హాలియా మున్సిపాలిటీ

నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ గృహ యజమానులకు తెలియజేయునది ఏమనగా,2024-2025 ఆర్థిక సంవత్సరపు ఆస్థి పన్ను మొత్తంచెల్లించి 5% డిస్కౌంట్ పొందండిపన్నులు సకాలంలో చెల్లించండి - పట్టణ అభివృద్ధికి తోడ్పడండిమీ ఇంటి పన్నులను చెల్లించగలరుకమిషనర్ :యం డి మున్వర్ అలిపురపాలక సంఘం, హాలియా నల్లగొండ జిల్లా

# "శ్రీ క్రోధి నామ సంవత్సర సత్సాంప్రదాయక తెలుగు కాలసూచిక ఆవిష్కరణ"

- ఉగాది తెలుగు కాలమానిని ఆవిష్కరించిన జ్యోతిష్య రత్న,శిరోమణి,మహర్షి,పురోహిత సార్వభౌమ డాక్టర్ మోహనకృష్ణ భార్గవ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లా కేంద్రంలోని శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు,సామాజిక కవి, రచయిత,జ్యోతిష్య రత్న,శిరోమణి, మహర్షి,పురోహిత సార్వభౌమ డాక్టర్ మోహనకృష్ణ భార్గవ రచించి,నిర్మించి,ప్రచురించిన సత్సాంప్రదాయక తెలుగు కాలసూచిక (క్యాలెండర్) సోమవారం రోజున పలువురు ప్రముఖుల సమక్షంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది తెలుగు కాలమానిని వైభవంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా సత్సాంప్రదాయక తెలుగు కాలమానిని ప్రచురిస్తున్నట్లు తెలిపారు.భారతీయ వైదిక విజ్ఞానాన్ని,ఋషి పరంపరా గతమైన సనాతన సాంప్రదాయాలను,పాశ్చాత్య మోజులో కనుమరుగవుతున్న స్వచ్ఛమైన తెలుగు సంస్కృతులను పరిరక్షిస్తూ భావితరాలకు పదిలంగా అందించాలని కాంక్షతో,ధర్మ ప్రచారంలో తన కర్తవ్యంగా గత ఎనిమిది సంవత్సరాలుగా తిథి వార నక్షత్ర వర్జ దుర్ముహూర్త అమృత ఘడియలు,మాస లగ్న చక్ర సహితంగా శుభ ముహూర్తాలు,పర్వదినాలు,విక్రమ, కలి,శాలివాహనాది వివిధ శఖ సూచికలతో,ఋషులు,దేవతలు, ఆచార్యులు,వైదిక శాస్త్రజ్ఞులు, చారిత్రక పురుషుల చిత్రాలతో అద్భుతమైన రీతిలో సత్సాంప్రదాయక ఉగాది తెలుగు కాలసూచి నిర్మించి,స్వీయ ఖర్చులతో ముద్రించి,ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.దేవాలయ గౌరవాధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి మాట్లాడుతూ కాలసూచిక సామాన్యులకు కూడా సులభంగా అర్థమయ్యే రీతిలో ఉందని,మల్టీకలర్ లో ఆకర్షణీయంగా,విద్యార్థులకు సైతం ఆసక్తికరంగా కనబడుతుందని



అన్నారు.మోహనకృష్ణ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి,ఎంతో శ్రమతో ప్రతీ సంవత్సరం సాంప్రదాయక ఉగాది తెలుగు క్యాలెండర్ ముద్రిస్తున్నారని అభినందించారు.పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ధర్మ ప్రచారం,సాంస్కృతిక పరిరక్షణ, వైదిక విజ్ఞానాన్ని,సనాతన సాంప్రదాయాలను భావితరాలకు అందించాలనే కాంక్షతో కృషి చేస్తున్న భార్గవకి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.ఈ ఆవిష్కరణలో జక్కా నర్సిరెడ్డి,కందాడి మల్లారెడ్డి,యాదగిరి,యెలసాని కృష్ణమూర్తి,రాంబాబు,పాశం శ్రీశైలం,కళ్లెం నాగరాజు రెడ్డి ఉమాకర్ రెడ్డి,జక్కా ఉపేందర్, పూర్ణచందర్,వేణుగోపాల్,రవి,సిద్ది మల్లారెడ్డి,వరలక్ష్మీ,అలివేలు, జ్యోతి,శ్యామల,విజయలక్ష్మీ, శైలజ తదితరులు పాల్గొన్నారు.క్యాలెండర్ కావలసిన వారు దేవాలయం వద్ద తీసుకోగలరని వారు తెలిపారు.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడమే మా లక్ష్యం

మంథని మున్సిపల్ పరిధిలో మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.

ప్రజా గొంతుక న్యూస్/ మంథని/ఏప్రిల్ 8

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు

ఈ సందర్భంగా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రాష్ట్రంలో తాగునీటి సమస్యలను.అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రజలు సహకరించాలని రానున్న కాలంలో ఎండ తీవ్రత మరింత పెరగనున్న నేపథ్యంలో ప్రతి నీటి చుక్కను వృధా కాకుండా వాడుకోవాలని సూచించారు.తమ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయినప్పటికీ త్రాగునీటికి మరియు వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులను పరిష్కరించడానికి ఇరిగేషన్ అధికారులతో తమ మంత్రులు అధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారని పూర్తిస్థాయిలో వేసవిలో ఏర్పడే సమస్యలను అధిగమించడానికి అన్ని అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మంథని లో సైతం రానున్న రోజుల్లో తాగునీటి కి సమస్య ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తాగునీటికి సంబంధించిన ఫిల్టర్ బెడ్ ను సైతం పునరుద్ధరిస్తామని, ప్రజలకు ఏమైనా అసౌకర్యాలు ఉంటే మున్సిపల్ చైర్మన్ మరియు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా పాంబండ అగ్నిగుండం మహోత్సవాలు

దేవాలయ కార్య నిర్వహణ అధికారి జి.సుధాకర్, చైర్మన్ నరసమ్మ రాములు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఏకశిలా పర్వతంగా పిలువబడిన పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి అగ్నిగుండాలు దేవాలయ కార్య నిర్వహణ అధికారి జి.సుధాకర్, చైర్మన్ నర్సమ్మ రాములు ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున భక్తిశ్రద్ధలతో భక్తులు శివనామ స్మరణను అలాకిస్తూ అగ్నిగుండాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజుల నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. త్రేతా యుగంలో శ్రీరాముడు కోటిలింగాల ప్రతిష్టాపన కొరకు ఇక్కడికి వచ్చి లింగ ప్రతిష్టాపన చేశారని వశిష్టుల యొక్క నమ్మకమని పేర్కొన్నారు.ఈ లింగ దర్శనం కొరకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని పాంబండ పుణ్యక్షేత్రంలో నిర్వహించిన అగ్నిగుండాల మహోత్సవాన్ని కన్నుల విందుగా భక్తిశ్రద్ధలతో తిలకించారని తెలిపారు. ముఖ్యంగా ఇక్కడకు బండపైకి వచ్చిన భక్తజనులు శ్రీరాముడు లింగ ప్రతిష్టాపన సమయంలో అభిషేకం చేయడానికి నీరు అవసరమైతే తన బాణంతో బండపై వెలిసిన కోనేరులో స్నానమాచరించి, చేసిన పాపాలు తొలగిపోవాలని మొక్కి స్వామి వారి దర్శనం చేసుకుంటారు. కోరిన కోరికలు తీర్చే స్వామివారిగా పేరు ప్రఖ్యాతలు పొందిన శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకొని స్వామివారి తీర్థ ప్రసాదలను స్వీకరిస్తారని అన్నారు. ఈ అగ్నిగుండాల కార్యక్రమం మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య



నాయకులు,దేవాలయ కార్యవర్గం, అర్చకులు పాండు శర్మ, దశరథం, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఉచిత మంచినీరు పంపిణీ

పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు నీటి కొరత లేకుండా ఉచిత మంచినీరు చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఏకశీల పర్వతంగా పిలువబడిన పాంబండ పుణ్యక్షేత్రం శ్రీ రామలింగేశ్వరా స్వామి భక్తులకు ఎండ తీవ్రతలు ఎక్కువైన సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఉచిత మంచినీరు (మినరల్ వాటర్ 20 వేల ) బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రామ్ చౌహాన్, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్, పిఎస్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఇన్చార్జి



ఘనాపూర్ రామచంద్రయ్య, బిజెపి నాయకులు ఘనపూర్ రాములు, మండల కార్యవర్గ సభ్యులు చెల్లాపూర్ పుట్టపాటి ఆంజనేయులు,గరుడ వాలంటరీస్ ముజాహిద్పూర్ పోమాల నరేష్, పాండు నాయక్ తదితరులు వాటర్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

మంగళవారం 9 ఏప్రిల్ 2024

# క్రోధి నామ సంవత్సర పంచాంగమును మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 8

హిందుపురాణాల ప్రకారం మనకు 60 తెలుగు సంవత్సరాలు ఉన్నాయి. అవి ప్రతి ఏడాది చైత్రమాసం శుద్ధపాడ్యమి నుంచి ప్రారంభమౌతుంది. అందుకే ఆరోజు నుంచి కొత్త ఉగాది వేడుకలను నిర్వహించుకుంటాం. ఈసారి తెలుగు సంవత్సరానికి క్రోధి అని పేరు.

ఈ నేపథ్యంలో క్రోధి నామ సంవత్సర పంచాంగమును రాష్ట్ర ఐటి, సాంకేతిక, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం కేంద్రంలో న్యాయవాది శశిభూషణ్ కాచె ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరణ గావించారు.

బ్రహ్మశ్రీ గాడిచెర్ల నారాయణ సిద్ధాంతి మనుమడైన బ్రహ్మశ్రీ గాడిచెర్ల నాగేశ్వరరావు సిద్ధాంతి చే గుణించబడిన క్రోధి నామ సంవత్సర పంచాంగమును జాతీయ దినపత్రిక తెలంగాణ రిపోర్టర్ ఎడిటర్ సిరిసిల్ల శ్రీనివాస్ ముద్రణ గావించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...మనిషి జీవనవిధానానికి దిశా నిర్దేశం చూపేదే పంచాంగం అన్నారు. తిథి, వార, నక్షత్రము, యోగం, కరణంలతో కూడిన పంచాంగం మనలో ఉండే మేధాసంపత్తిని ప్రజ్వలింపజేస్తాయన్నారు.

తెలుగు పంచాంగంలో వీటి ఆధారంగానే భవిష్యత్తులో జరగబోయే విషయాలను ఊహించి చెబుతారనీ... ఇందులో తిథి ఆదాయాన్ని, వారం ఆయువును, నక్షత్రం పాపప్రక్షాళనను, యోగం వ్యాధి నివారణలను, కరణం పవిత్ర గంగానదిలో చేసినంత పుణ్యఫలాన్ని అందిస్తుందని చాలా మంది విశ్వసిస్తారన్నారు. ఈ క్రోధినామ సంవత్సర ఉగాది



పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని అందించాలనీ...రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని యం.పి.పి.కోండ శంకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

# శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగాలను కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపి వివేకానంద తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాంగాలు ప్రతి ఒక్కరికి శుభాశుభ కార్యక్రమాలకు ప్రధానమని ప్రతి ఒక్కరు తమ దినచర్యను పంచాంగం చూడనిదే ప్రారంభించడం లేదని అన్నారు. శ్రీ గాయత్రి బ్రహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో చక్కటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందిస్తూ వారికి అన్నివేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ తిథి వార నక్షత్ర యోగ కరణాలనే పంచ అంగాలతో కూడినదే పంచాంగమని సనాతన ధర్మం గొప్పతనం తెలియజేయడానికి పంచాంగాలే ప్రధాన ఆధారమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకటవీర సుబ్రహ్మణ్య స్వామి ఉపాధ్యక్షులు శ్రీరామశర్మ చక్రధారి సంయుక్త కార్యదర్శులు పురోహితుల హరి రాఘవేంద్ర శర్మ సింహాచలం శ్రీధరాచార్యులు ప్రచార కార్యదర్శి జనమంచి శశికుమార్ శర్మ శివ భాస్కర్ అచ్యుతుని



ఫణీంద్ర వెంకటరమణాచార్యులు సురేష్ ప్రభృతులు పాల్గొన్నారు.

# భువనగిరిలో బూర గెలుపు ఖాయం జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎన్నం. శివకుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 8 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం. శివకుమార్ అన్నారు సోమవారం ఆయన వలిగొండ లో భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో పదాధికారుల ముఖ్యనాయకుల సమావేశం లో మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ రాచకొండ కృష్ణ బచ్చ శ్రీనివాస్ మంచు లక్ష్మి కందుల తానిషా మారోజు అనిల్ కుమార్ లోడే లింగస్వామి నాగిలి సుధాకర్ సీలోజుశ్రీరాములు .బండరపు .రాములు మంద నరసింహ బొడిగ ఆనంద్ పాక పుల్లయ్య రావుల పద్మారెడ్డి దయ్యాల వెంకటేశం గంగదారి దయాకర్ మైసూర్ల మచ్చ గిరి బైరు మల్లేశం మందుల నాగరాజు రేగు అమరేందర్ ఎలిమినేటి వెంకటేశం చిన్న అంజమ్మ కొత్త రామచంద్ర పల్లెర్ల నరసింహ బొలుగుల.భాగ్యమ్మ రాస శ్రీశైలం బుంగమట్ల మహేష్ పెరిక వెంకటేష్ రాజేశ్వర చారి జిలకర మల్లయ్య దాసు తదితరులు పాల్గొన్నారు



# దేవరకొండ పట్టణంలో

## ఆయుష్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్






ప్రజా గొంతుక ఏప్రిల్ 8 ప్రతినిధి తిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

నిన్న అయుష్ కరాటే అకాడమీ నందు తమ విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్ను మాస్టర్. టీ. చైతన్య నిర్వహించారు. విద్యార్థులకు కరాటే శిక్షణ నందు కలిగి ఉన్న నైపుణ్యాలను పరీక్షించుటకు, విజయవాడ నుండి షిహాన్. పి. మురళి, బ్లాక్ బెల్ట్ సిక్స్త్ డాన్, కరాటే సీనియర్ మాస్టర్ , మరియు హైదరాబాద్ నుంచి షిహన్. జి. సాయికుమార్ బ్లాక్ బెల్ట్ సిక్స్త్ డాన్, కరాటే సీనియర్ మాస్టర్ విద్యార్థుల యొక్క శిక్షణను పరీక్షించి, కరాటే విద్యార్థులు ఎటువంటి క్రమశిక్షణను కలిగి ఉండాలి, కరాటే ఏ విధంగా వారి జీవితంలో ఉపయోగపడుతుంది, కరాటే శిక్షణ ద్వారా వారి జీవితంలో ఎటువంటి అనారోగ్యము రాకుండా ఆరోగ్యవంతమైన జీవనశైలిని, కలిగి ఉండేందుకు ప్రతి విద్యార్థిని విద్యార్థులు కరాటే లో చివరి స్థాయి అయినా బ్లాక్ బెల్ట్ వరకు ప్రతిరోజు శిక్షణ పొందుకోవాలి అని సలహాలు మరియు సూచనలు ఇచ్చారు, దాదాపు 30 మంది ఈ పరీక్ష నందు ఉత్తీర్ణులయ్యారు, తమ అకాడమీ నుండి మూడు సంవత్సరాలు శిక్షణ తీసుకొని మొట్టమొదటి బ్లాక్ బెల్ట్ విద్యార్థిని %వీ%.తేజ వర్షిని బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డిగ్రీ (%దీశ్రీఖఎని దీవశ్రీ ాాష్ట్రశీ-ఋఖఅ%), మరియు బ్రౌన్ బెల్ట్ సోనీ మిథునం సింగ్ చౌహన్, సిహెచ్.మౌనేష్, అజితేశ్వర్, యశ్వంత్,%వీ%. అఖిల్, %వీ%. రిషికేష్,పర్పుల్ బెల్ట్ %=%.శ్రీకర్,%ు%. జయ సాయి కార్తీక్, బ్లూ బెల్ట్ జస్వంత్,పి.శ్రీజన్ గ్రీన్ బెల్ట్ ధృవన్ తేజ్, అర్జీత్ సోజు, ఆరెంజ్ బెల్ట్ తాను శ్రీ, మోక్ష, సోనమ్ దేవిక, షైనీ, అక్షర, సాత్విక యెల్లో బెల్ట్ శ్లోక, జోషిత్ గౌడ్, కేతన్ గౌడ్, విశ్వాన్, వరుణ్, జశ్విత, తపస్వీ లక్ష్మి లు విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు, శిక్షణలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులను దేవరకొండ పట్టణ గౌరవ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా మరియు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటీ మరియు డాన్స్ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రాక్ స్టార్ రమేష్ విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు బెల్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయుష్ కరాటే అకాడమీ ఫౌండర్ టీ. చైతన్య మాస్టర్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ నందు ఉదయము మరియు సాయంత్రము దేవరకొండ పట్టణ విద్యార్థిని విద్యార్థులకు ఆత్మ రక్షణ కరాటే శిక్షణ ఇచ్చుటకు సన్నద్ధులవుతున్నట్లు తెలిపారు, తమ అకాడమీ నందు కరాటే, పురాతన కాలపు నాటి కర్ర సాము, స్కేటింగ్, కబుడో, జమునాస్టిక్స్, సెల్ఫ్ డిఫెన్స్ లాంటి అనేక రకాల శిక్షణను ఇస్తూ విద్యార్థిని విద్యార్థులకుప్రతిభావంతులుగా తీర్చిదిండేందుకు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటి చూపేలా శ్రమిస్తామని ఆయన తెలియజేశారు. సమ్మర్ క్యాంప్

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా :మంటి రమేష్



ఏప్రిల్ 8 ప్రజా గొంతుక. ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులుగా రామన్నపేట మండలంకు చెందిన. మంటి రమేష్ ను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు. సంగిశెట్టి.క్రిస్టఫర్ నియామక పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మంటి. రమేష్ మాట్లాడుతూ

నన్ను జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు తాను ఉద్యమకారుల ఫోరం బలోపేతానికి కృషి చేస్తానని ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య ఉపాధ్యక్షులు స్వరూపంగా గణేష్ వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్.మల్లం వెంకటేశం. బొడిగె. సుదర్శన్..ఉపాధ్యక్షులు మంటి లింగయ్య జనరల్ సెక్రెటరీ.కదిరేని స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నగర్ పార్క్ పనులను పర్యవేక్షించిన డిప్యూటీ మేయర్



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం 7వ డివిజన్ శ్రీనివాస్ నగర్ పార్క్ పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్ కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షించారు. పార్క్ లెవలింగ్ ట్రాక్ డెవలప్మెంట్ శ్రీనివాస్ నగర్ పార్క్ గేట్ మరియు చిల్డ్రన్స్ ప్లే ఏరియా లో ప్లాంటేషన్ నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సూచించారు. చాలా రోజుల నుంచి పెండింగ్ ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని లేనిచో కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయబడునని కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ శ్రవణ్ స్థానిక కాలనీ వాసులు సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను గాజులరామారంలోని తన కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు.

పలువురు కాలనీల్లో నెలకొన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే ఆయా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలియజేసారు.

# రామాజీపేట గ్రామ భాజపా అధ్యక్షునిగా బోయిని నరేందర్



ప్రజా గొంతుక న్యూస్::

రామాజీపేట గ్రామ భాజాపా అధ్యక్షునిగా బోయిని నరేందర్ ప్రధాన కార్యదర్శిగా కంటే భూమేష్ మరియు బూత్ స్థాయి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఇట్టి నియామకానికి సహకరించిన బిజెపి మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు రామాజీపేట గ్రామ ఎంపిటిసి ఆకుల మహేష్ మండల రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి నిజామాబాద్ ఎంపీ అరవింద్ కి నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో భాజపా మండల ఉపాధ్యక్షుడు కోల శంకర్ బీజేవైఎం ఉపాధ్యక్షుడు ఆనంద్ బూత్ స్థాయి అధ్యక్షులు గంగారెడ్డి, రాజు, విష్ణు,తిరుపతి, గంగస్వామి, రాజేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాకతీయ హైస్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 8

మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాల ఆవరణలో శనివారం ముందస్తుగా ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సాంప్రదాయ దుస్తులతో అలరించారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పంచాంగ శ్రవణం వినిపించారు. ఉగాది పచ్చడి తయారు చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది విశిష్టతను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను, సహకరిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడం మరియు సంస్కృతి సాంప్రదాయాలను అవగాహన చేసుకునేలా తీర్చిదిద్దడం మా పాఠశాల ఉద్దేశ్యం అని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి , స్రవంతి, పావని లు మరియు పోషకులు పాల్గొన్నారు.

## రోడ్డుపై దుమ్ము ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది



కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 8 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు పనులు విస్తరణలో భాగంగా వలిగొండ దగ్గర లోతుకుంట గ్రామం వద్ద బిర్జు నిర్మాణం చేస్తున్నారు మరో పక్క పెద్ద పెద్ద గుంతలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి అదే చోట సరైన సూచక బోర్డులు, రేడియం చారికలు లేక రాత్రి వేళలో వెళ్లే ప్రయాణికులకు మార్జిన్ కనిపించక తికమక పడుతున్నారు. అసలే ఎండాకాలం వచ్చి పోయే వాహనాల దుమ్ముతో బైకు ,ఆటోలలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్రమైన దమ్ము, ఇసుక విపరీతంగా లేవడంతో ప్రయాణికులు కండ్లల్లో పడి ప్రమాదాలు బారిన పడబోతున్నారు రోడ్డుపై నీళ్లు చల్లకుండా కాంట్రాక్టర్లు తప్పించుకొని వారి పనులను ముగించుకుంటున్నారు.ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలనిఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ కోరారు..

## విజిల్ బ్లోయర్స్ రక్షణ చట్టం 2014 గురించి సమాచార హక్కుచట్టం కార్యకర్తలు తెలుసుకోవాలి....

ప్రజా గొంతుక ఏప్రిల్ 8 ప్రతినిధి



సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్ ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం కోరే వ్యక్తులకు బెదిరించడం, వేధించడం ఎవరైనప్పుడు వారికీ రక్షణ కల్పించుదుకు ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005 కార్యకర్తలకు వరిరక్షణ బిల్లు (విజిల్ బ్లోయర్స్ )ను తీసుకొవచ్చింది. దీన్ని రాష్ట్రపతి 2014, మే 9న ఆమోదించగా, 2014, మే, 12న అమలులోకి వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల పాలనను పారదర్శకత, జవాబుదారీ తనం తీసుకురావడానికి ఇది ఉద్దేశించింది. రెండు ప్రభుత్వాల పనితీరుకి సంబందించిన సమాచారం దేశ ప్రజలకి అందుబాటులో వుంచడానికి ఇది కృషి చెస్తుంది. సమాచార హక్కు కార్యకర్తల గోప్యతను నిర్లక్ష్యంగా లేదా ఉద్దేష పూర్వంకంగా బయటపెట్టే అధికారులకు మూడేళ్ల జైలు శిక్ష లేదా రూ. 50,000/- జరిమానా విధిస్తారు.


## పార్టీ ఫిరాయింపుల గురించి బిఆర్ఎస్ పార్టీ మాట్లాడటం సిగ్గుచేటు.కొండా.చరణ్

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పార్టీ ఫిరాయింపుల గురించి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మాట్లాడటం సిగ్గుచేటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా.చరణ్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయమై న్యాయపోరాటం చేస్తానని అంటున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు గతంలో తాను చేసిందేమిటో గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. 2014 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి అభివృద్ధి వంకతో గులాబీ గూటికి చేరిన రేగా కాంతారావు ఇప్పుడు డాక్టర్ తెల్లం.వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరితే రాద్ధాంతం చేయడం హాస్యాస్పదమని అన్నారు.ఎమ్మెల్సీ తాతా మధు, రేగా కాంతారావుల తీరు చూస్తుంటే గురివింద సామెత గుర్తుకు వస్తున్నదన్నారు.ఆనాడు రేగా కాంతారావు పార్టీ మారితే తప్పు కానిది నేడు తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ లో చేరడం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. తాను చేస్తే సంసారం మరొకరు చేస్తే వ్యభిచారం అన్న చందంగా వారు మాట్లాడుతున్నారని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది బిఆర్ఎస్ పార్టీయేనని గుర్తు చేశారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలు చూస్తుంటే కారు ఖాళీ అవుతుందని బిఆర్ఎస్ నాయకత్వానికి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరికి నచ్చిన పార్టీలో వారు చేరవచ్చుని తెలిపారు.

# మునుగోడు నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం





ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడునియోజకవర్గం.చౌటుప్పల్ లో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.ఆయన మాట్లాడుతూ 100రోజుల కాంగ్రెస్ పాలనలో 2014 కి ముందు ఉన్న దుర్భర పరిస్థితులు వచ్చాయి. తెలంగాణాలో ఎక్కడ చూసినా కరువు తాండవిస్తుంది. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కానీ కాంగ్రెస్ పార్టీ నుండి స్పందన లేదనీ అన్నారు.రేవంత్ రెడ్డి లాంటి దగుల్బాజీ,కేసీఆర్ లాగు ఇడిపిస్తా,బజారుకిడుస్తా అంటున్నాడు.ఇంకో మంత్రి బిఆర్ఎస్ పార్టీని వందలోతుల అడుగులో బొందపెడుతా అంటున్నాడు.పరిపాలన చేతకాని వారు కాంగ్రెస్ నేతలని అన్నారు.ప్రజలను దోచుకుంటున్న కాంగ్రెస్ వాళ్ళను బొందపెడుతాం. అధికారం కోసం అడ్డదారులు తొక్కే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ వాళ్లకు చెప్పుదెబ్బలు తప్పవని కాంగ్రెస్ కు పొరపాటున ఓటు వేసామని ప్రజలు బాధ పడుతున్నారని అన్నారు. అందరినీ నట్టేట ముంచిన దొంగలు కాంగ్రెస్ వాళ్లు అని అన్నారు.ఉన్న నీళ్లను వాడుకొలేని దద్దమ్మలని కేసీఆర్ ప్రశ్నలకు ఒక్క సమాధానం లేదని అన్నారు.కోమటిరెడ్డి 20 రోజులుగా గయాబ్ అయ్యిండు.తప్పించుకు తిరుగుతున్నాడు అని, జిల్లాల్లో మంత్రులు రైస్ మిల్లర్ల వద్ద అక్రమ వసూళ్లు చేస్తున్నారని అన్నారు. అన్నదాత నోటికాడి ముద్ద తిన్న ఘనులు మంత్రులని అన్నారు.ఢిల్లీకి కప్పం కడుతూ పదవులు కాపాడుకుంటున్నారనీ అన్నారు.వ్యవసాయ రంగం కుదేలు అయ్యిందని అన్నదాతలు అప్పుల పాలు అయ్యారని అన్నారు.కేసులు,చేరికలు, రాజకీయాలు తప్ప కాంగ్రెస్ ఒక్క మంచిమాట రావడంలేదని అన్నారు.కేసిఆర్ ను భయపెట్టే మొగోడు ఇంకా పుట్టలేదని,రాష్ట్ర మ్యానిఫెస్టోకే దిక్కులేదు కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు జాతీయ మ్యానిఫెస్టోలో అంటూ హంగామా చేస్తున్నదని రాష్ట్రంలో చెప్పిన హామిలకే దిక్కులేదు ఇపుడు కొత్తగా హామిలంటు కాంగ్రెస్ మోసం చేస్తుందని ,చేనేతల పొట్ట కొట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని చేనేతల ఆత్మహాత్యలకు కారణం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,భువనగిరి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి క్యామ మల్లేశ్,మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బూడిదబిక్షమయ్యగౌడ్,రవీంద్ర నాయక్,జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, టిఎస్టిటిసిఎల్ పల్లె రవి కుమార్, పాల్వాయి స్రవంతి మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జమ్మికుంట వ్యవసాయ

# మార్కెట్ చైర్మన్ రేసులో పుల్లూరి స్వప్నసదానందం





ప్రజాగొంతుక న్యూస్ జమ్మికుంట టౌన్:-

కరుడుగట్టిన కాంగ్రెస్ వాది సదానందం

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆశావాహుల్లో ముందు వరసలో..

మొదటి నుంచి జెండా మోసిన కుటుంబం

ఉద్యమకారుడికి చాన్స్ ఇవ్వాలంటున్న కార్యకర్తలు

చైర్మన్ గిరి కోసం ప్రయత్నాల్లో పలువురు

రాష్ట్రసర్కార్ ఇటీవల కార్పొరేషన్ చైర్మన్లను నియమించింది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రాష్ట్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల భర్తీకి ముహూర్తం ఖరారు చేయనుంది. హూజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట పట్టణం వ్యవసాయ మార్కెట్ కమిటీ రాష్ట్రంలోనే పెద్ద వ్యవసాయ క్షేత్రంగా వర్ధిల్లుతోంది. ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఈసారి ఎస్సీ మహిళా కోటా ఖరారైంది. దీంతో చాలామంది కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్ రేసులో ఉండటంతో పాటు

పదవి దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఎవరి ప్రయత్నాల్లో వారు తల మునకలవుతున్నారు. కాగా కొత్తగా పార్టీలోకి చేరిన నేతలు కూడా ఆ సీటు పై కన్నేశారు.

మొదటి నుండి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ కండువా మోస్తూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురొచ్చినా ఎదుర్కొని పార్టీని, కేడర్, కార్యకర్తలను బలోపేతం చేసి, పార్టీని అంటిపెట్టుకొని ఉన్న నేతలకు ప్రాధాన్యతను ఇవ్వాలని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

మార్కెట్ చైర్మన్ గిరి వావిలాలకు చెందిన (మాజి ఎంపిటిసి) ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పుల్లూరి స్వప్న సదానందంకు ఇవ్వాలని కాంగ్రెస్ కార్యకర్తలు, మండల ప్రజలు, వారి అనుచరులు ఆశిస్తున్నారు.

మొదటి నుంచి హస్తం పార్టీ జెండా మూసి.. తిన్నావా పదవులు పక్కనపెట్టి పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పుల్లూరి పని చేశారు. పార్టీ తరపున ఎన్నో పోరాటాలు చేసి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి కేసులను కూడా లెక్కచేయలేదు. దళితులకు భూముల పట్టాలు ఇవ్వాలని బీఆర్ఎస్ సర్కార్ తో పోరాడి జైలు పాలయ్యారు.

# సమస్యల పరిష్కారానికి కొట్లాడుతానని స్వతంత్ర ఎంపీ అభ్యర్థి పేరాల మానస







ప్రజాగొంతుక న్యూస్ జమ్మికుంట టౌన్:-

సమస్యల పరిష్కారానికి కొట్లాడుతా

- ఉచిత విద్య, వైద్యం అందించడమే లక్ష్యం
- కరీంనగర్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి మానస
- పేరుకు మాత్రమే కేంద్రప్రభుత్వ పథకాలు
- సరైన మార్గంలో ఆ స్కీమ్స్ అందడం లేదని విమర్శ

కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజలందరి సమస్యల పరిష్కారానికి కొట్లాడుతానని స్వతంత్ర ఎంపీ అభ్యర్థి పేరాల మానస అన్నారు. సోమవారం ఆమె జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను తొలుత తన సమస్యల పరిష్కారానికి మాత్రమే పోరాటం చేశానని, ఈ క్రమంలో చాలా మంది యువకులు, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు తన దృష్టికి పలు ఇష్యూస్ తీసుకొచ్చారని చెప్పారు. తన ఊరిలో మాత్రమే కాకుండా రకరకాల సమస్యలతో చాలా కుటుంబాలు బాధపడుతున్నాయని గుర్తించానని వెల్లడించారు. చిన్ననాటనే తండ్రిని కోల్పోయి సమస్యలపైన పోరాడుతున్న తాను..ప్రశ్నించినా సమస్యలకు సొల్యూషన్ దొరకలేదని పేర్కొన్నారు. రైతులు, యువత, నిరుద్యోగుల పక్షాన బలంగా ప్రశ్నించడంతో పాటు వారి సమస్యల పరిష్కరనికి పోరాడేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు.

కేంద్ర ప్రభుత్వాలు పేరుకు మాత్రమే ఉన్నాయని, వాటి అమలు క్షేత్రస్థాయిలో అసలు జరగడం లేదని విమర్శించారు. అన్ని రంగాలలో సమస్యలు చాలా ఉన్నాయని, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో మెయిన్ ఇష్యూస్‌కు సొల్యూషన్ ఇచ్చేందుకు, ఉపాధి కల్పన, స్టార్టప్ ఐడియాస్‌కు ప్రోత్సాహం, ఉచిత విద్య, వైద్యం వంటి అంశాలపైన తాను దృష్టి సారించనున్నట్టు నొక్కి చెప్పారు. రైతులకు పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా పోరాడుతానని తెలిపారు. కరీంనగర్ ఎంపీ స్థానానికి ఇప్పటి వరకు మహిళలు పోటీ చేస్తున్న సందర్భాలు చాలా తక్కువని, ఈ క్రమంలో తనకు యువత మద్దతు ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర నలుమూలాల నుంచి యువతీ యువకులు, మేధావులు తనను సపోర్ట్ చేస్తున్నారని, మార్పు కోసం ఎన్నికల బరిలోకి దిగుతున్న తనకు మద్దతు ఇవ్వాలని ప్రజలను మానస అభ్యర్థించారు.

# అచ్చంపేటలోని మహదేవ్ ఆసుపత్రిలో అద్భుతం

- నల్లమలలో మొట్టమొదటి సారిగా మోకాల మార్పిడి ఆపరేషన్
- విజయవంతంగా పూర్తి చేసిన మహదేవ్ ఆసుపత్రి వైద్య బృందం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అచ్చంపేట పట్టణంలోని మహదేవ్ హాస్పిటల్ లో మొట్ట మొదటి సారిగా మోకాల మార్పిడి ఆపరేషన్ ను విజయవంతంగా చేయడం జరిగిందని మహదేవ్

ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.వివరాలోకి వెళితే అచ్చంపేట మండలంలోని పల్కపల్లి గ్రామానికి చెందిన దుర్గయ్య(55) తీవ్రమైన నొప్పులతో గత నాలుగు సంవత్సరాలుగా మోకాళ్లు అరిగిపోయి నడవలేక ఇబ్బంది పడుతున్నాడు. అచ్చంపేటలో మోకాళ్ళ సమస్యకు సరైన వైద్యం అందించే వసతి లేకపోవడం కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే స్తోమత లేనందువలన అలాగే ఇబ్బంది పడుతూ కాలం ఎలదిశాడు ఈ నెల 7 న నొప్పి అధిక మవడంతో అచ్చంపేటలోని మహదేవ్ ఆసుపత్రిలో అడ్మిట్ కావడం జరిగింది. పరీక్షించిన వైద్యుడు డాక్టర్.రాజు మోకాళ్ళ నొప్పికి సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేస్తే మోకాళ్ళ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని చెప్పడంతో ఈ నెల 7న మహదేవ్ ఆసుపత్రిలో డాక్టర్ మహేష్,డాక్టర్ కార్తిక్, డాక్టర్ రాజు ఆధ్వర్యంలోని వైద్య బృందం ఆర్తోపెటిక్ మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశారు. నల్లమలలో ఆధునిక వైద్యం మెరుగుపడటం వలన నిరుపేద కుటుంబాలకు ఎంతో లబ్ది చేకూరుతుందని ప్రజలు



ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మహదేవ్ ఆసుపత్రి నిరంతరం అందుబాటులో ఉంటుందని ఇక్కడ అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ రాష్ట్ర ప్రజలకు కీలక పిలుపు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి నుంచి శ్రీ కోధి నామ సంవత్సరం ప్రారంభం కానున్న సందర్భంగాకొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ప్రజల కోరికలు నేరవేరాలని ఆకాంక్షించారు. సమృద్ధిగా వానలు కురిసి, రైతుల కుటుంబాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, వచ్చే ఏడాది కాలం కలిసి రావాలని అభిలషించారు. అలాగే కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు.దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను ఆనందంగా సెలబ్రేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి



### ఓటు హక్కును వినియోగించుకోవాలి
### తెలంగాణ సామాజిక స్టూడెంట్
### ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్

ప్రజా గొంతుక :తెలంగాణ బ్యూరో

యువతతో పాటు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టి ఎస్ ఎస్ ఓ వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల లక్ష్మీవాస్ అన్నారు సోమవారం రాజేంద్రనగర్ లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు యువతి యువకులు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని సుపరి పాలన అందించే వారిని ఎన్నుకోవాలి అన్నారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుంటాం అంటూ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది ఇలాంటి చోట ప్రజాస్వామ్య విలువల్ని ఎక్కువ మంది గుర్తించడం లేదు ఎన్నికల రాగానే పదవుల కోసం నాయకులు ఎంత డబ్బు వెచ్చించందుకైనా వెనకాడడం లేదు ప్రలోభాలకు ఓటర్లు ప్రభవితమవుతున్నారు ఫలితంగా అర్హులైన వారు ఎన్నుకోవడం లేదు ప్రతి ఒక్కరు తమ ధర్మాన్ని గుర్తించేలా విద్యావంతులైన వారు చైతన్యం తేవాలని ఈ దిశగా విద్యార్థినేతగా నా వంతు ప్రయత్నం చేస్తానని టి ఎస్ ఎస్ ఓ విద్యార్థి నాయకులు అన్నారు కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకుడు కర్రే సుదర్శన్ క్రాంతి కుమార్ నాయక్ రవీందర్ నాయక్ దేవదాస్ వెంకట్

## మురుగు కాల్వల వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ 10 వ వార్డ్ లోగల ఇళ్ళ సమూహం నందు మురుగు కాల్వలు చాలా ఇబ్బంది కరంగా ఉన్నదని కాలని వసూలు అన్నారు.పందుల సంచారం చేసి చాలా ఇబ్బంది కరంగా దోమలు మరియు చెత్త చెదారం జమ కావడం వల్ల మలేరియా, టైఫాయిడ్,దెంగ్యువంటి వాటివల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు ఆదేవిదంగ నీటి ఎద్దడి విపరీతంగా కలదు. మున్సిపాలిటీ కమిషన్ వచ్చి పర్యవేక్షణ చేసినా ఎటువంటి ఉపయోగం లేదని అవేదన వ్యక్తం చేశారు. మురుగు నీరు రహదారి వెంట ప్రవహిస్తున్నది. వాహనదారులు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారనీ కాలని వాసులు ఎర్రబోతు వెంకట్ రెడ్డి,ఏళ్ళంకిఎల్లయ్య,గండికోట సత్తయ్య, ఎర్రబోతుప్రశాంత్ రెడ్డి గండికోటవెంకటేష్, చిలుకూరిసాంబశివ,సుజాత,యశోద,తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు

ప్రజా గుంతక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



ఐదు గ్రామాల కూడలి కలకోట బస్టాండ్ సెంటర్ నందు జె ఎల్ యఫ్ కల్వరి పాస్టర్ సుంకర ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం.

కలకోట గ్రామం బస్టాండ్ సెంటర్ నందు జె ఎల్ యఫ్ కల్వరి టెంపుల్ పాస్టర్ రామారావు ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలకోట గ్రామపంచాయతీ సెక్రెటరీ లక్ష్మి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. కల్వరి పాస్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడి అభినందించినారు.కల్వరి పాస్టర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రేమను ఈ రీతిగా సేవ రూపంలో క్రియలలో చూపించమని బైబిల్ లో చెప్పినారు అని యేసుక్రీస్తు నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పినారు అని ప్రకటించినారు. ఈ కార్యక్రమంలో చర్చిలో ఉన్న పెద్దలు స్త్రీలు చిన్నపిల్లలు మరియు కల్వరి పరిచారకుడు వేము కిషోర్, సండే స్కూల్ టీచర్ నీరజ పాత్రికేయుడు కటికల శ్యామ్ యూత్ సభ్యులు బండి రాజశేఖర్, సెట్టిపోగు కమల్ ,సుంకర సన్నీ, దుంపల శ్రీశాంత్, వేము ప్రశాంత్, పవన్ , సుంకర సుజిత్ ఇంకా గ్రామంలో ఉన్న ప్రజలు అనేకమంది ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ఇ ఎం ఐ రుణాల పేరుతో యువకులను వేధిస్తున్న ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకోవాలి

పి వై ఎల్ డిమాండ్.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

జిల్లాలో ఈఎంఐ రుణాల పేరుతో మైక్రో ఫైనాన్స్, వాహనాలు, మొబైల్ ఫోన్లు, ఇన్స్టుమెంట్స్, గృహాల లగ్జరీ గూడ్స్ వంటి వివిధ రకాల వస్తువులను రుణాలుగా ఇచ్చి నెలవారీ ఇన్స్టాల్మెంట్స్ ను అధిక వడ్డీలను వసూలు చేస్తున్న కఠిన చర్యలు తీసుకోవాలని అగస్త్యల ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్ )జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్, ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు. వైరాలో విక్రమ్ భవనం లో ప్రగతిశీల యువజన సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం. సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలోఫైనాన్స్ సంస్థలు రుణాలు తీసుకున్న యువతను ప్రజలను మానసికంగా వేధించటం చేయటం వలన తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా అధికారులు ఈ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయి యువత బతకలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, వివిధ డిపార్ట్మెంట్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని వారు విమానం చేశారు. రాష్ట్రంలో దేశంలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మోడీ ప్రభుత్వం యువతకు సంవత్సరానికి రెండు కో ట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిందని ఇంకా ప్రజలను వాగ్దానాల పేరుతోటి మోసం చేసిందని, మనువాద మతోన్మాద విధానాల అనుసరించి అయోధ్యలో రాముడి గుడి నిర్మాణం చేసి మనువాద బావజాలాన్ని ప్రజలలో వ్యాపింపజేసి, ఓట్లలో గెలిచి మూడోసారి అధికారంలోకి రావాలని మోడీ కుట్రలు కుయుక్తులు పన్నడాన్ని ప్రజలు వ్యతిరేకించాలని వారు కోరారు. ఖమ్మం జిల్లాలో లింగ నిర్ధారణ చేసి భృణ హత్యలకు పాల్పడుతున్న ప్రైవేటు




హాస్పిటల్స్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎండాకాలంలో మంచి నీళ్ల కొరత ఏర్పాడి త్రాగడానికి నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం చొరవ తీసుకొని మంచినీళ్లు సప్లై చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జే భరత్,కూసు మోహనరెడ్డి సహాయ కార్యదర్శి గండికోట లక్ష్మణ్, మంద సురేష్, జిల్లా నాయకులు మామిడాల వెంకటేష్తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనం నందు అన్న వితరణ













ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి .ఇరుగు పుల్లారావు

జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కుమారుడు లింగాల అభ్యుదయ్ పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ.బి ఆర్ ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజ్ - వసంత రాణి కుమారుడు లింగాల అభ్యుదయ్ పుట్టినరోజు వేడుకను మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగ పిల్లల మధ్య ముందుగా కేక్ కట్ చేసి అనంతరం అన్న వితరణ చేసినారు. లింగాల అభ్యుదయ్ మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు, మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మీరు అనుకున్న ఆశలు ఆశయాలు నెరవేరాలని మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము. లింగాల అభ్యుదయ్ పుట్టినరోజు వేడుకను అన్నవితరణ కార్యక్రమమును బి ఆర్ ఎస్ యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ కోన నరేందర్ రెడ్డి,పట్టణ యువజన విభాగం నాయకులు ముత్తవరపు ప్యారి,మధిర మండలం యువజన నాయకులు అబ్బూరి రామన్ బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం నాయకులు వాల్మీకి పవన్, దిల్, టినేష్, 22వ వార్డు ఇంచార్జి వేల్పుల శివ,కిట్టు,జీవన్, సోషల్ మీడియ హనుమంతరావు,భరత్ తదితర యువజన విభాగం నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.లింగాల కమల్ రాజ్ వసంత రాణి మీ బాబు పుట్టినరోజు సందర్భంగా మానసిక దివ్యాంగ పిల్లల మధ్య జరిపి అన్నవితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.

మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

# నీటి సంరక్షణ పై విద్యార్థుల కు అవగాహణ

-కోలా రవీందర్ ముదిరాజ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

వేసవికాలంలో నీటి కొరత ఉండకూడదని హైదరాబాదు మరో బెంగుళూరు కాకూడదు అనే సదుద్దేశంతో నీటి పొదుపు పై అవగాహన కల్పిస్తూ...నీటి సంరక్షణ పై విద్యార్థులు చే ప్రతిజ్ఞ ప్రమాణం వేసవి సెలవుల్లో తన పిల్లలను జలాశయకు గాని కాలువ గట్టుకు కాని చెరువుల వద్దకు గాని ఈత రాని పిల్లలను పంపించకుండా వాళ్ళను జాగ్రత్తగా చేసుకుంటామని తల్లిదండ్రులు చే ప్రమాణం చేయుంచిన సామాజిక కార్యకర్త పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్.రాబోవు తరాలకు నీటి కొరత ఉండకూడకుండా ఉండాలంటే నీటిని ఎలా ఉపయోగించాలో తెలుపుతూ బట్టలు ఉతికిన నీటిని బాత్ రూమ్ లో అంట్లు తోమిన నీటిని చెట్ల కు వాడాలి అని సూరారం లోని నార్త్ సిటీ స్కూల్ విద్యార్థుల చే వర్షపు నీటిని పొదుపు ఎలా చేయాలనే విధంగా విద్యార్థులకు విషయంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.అదే విదంగా వేసవి సెలవుల్లో తమ పిల్లలను చెరువులు దగ్గరకు పంపకూడదని తల్లిదండ్రులు చే ప్రమాణం చేయించారు.

దీనిని విద్యార్థులంతా అవగాహన చేసుకున్న తదుపరి భవిష్యత్తులో నీటిని వృధా చేయమని ప్రమాణం చేసారు విద్యార్థుల తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మున్సిపల్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు




రాజేంద్ర నగర్ :/ప్రజా గొంతుక

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %ఽ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని (సిఎస్) గ్రూపు కార్మికులు 21 మంది విధులు నిర్వహిస్తారు. (సి ఎస్ ) అంటే సోమేష్ కుమార్ చీఫ్ సెక్రటరీ గా ఉన్న సమయం లో ఉప్పర్ పల్లి ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు.ఆయన పదవిలో ఉన్నపుడు తీసుకున్న నిర్ణయం ప్రత్యేకంగా చార్మినార్ జోనల్ కమిషనర్ లెవెల్ లో అప్రూవల్ తీసుకొని కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ నుండి అప్రూవల్ తీసుకోకుండా కార్మికులను విధుల్లోకి పెట్టుకున్నారు. అందులో ఐదు మంది ఆఫీసులో పనిచేస్తారు 16 మంది పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తారు. విజిలెన్స్ అధికారులు 16 మంది కార్మికుల తోటి మీరు స్టేట్మెంట్ తీసుకోవడం జరిగింది మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో. ఒక కార్మికునికి ప్రతి రోజుకు 620 రూపాయలు ఇస్తున్నామని బిల్లులు పెడుతున్నారు. కార్మికులకు మాత్రం రోజుకు 330 రూపాయలు ఇచ్చి కార్మికులతో పనులు చేయిస్తున్నారు..అంటే కార్మికులకు ఇచ్చే రోజు వేతనం నుండి 290 రూపాయలు కాంట్రాక్టర్ , అధికారులు మింగేయడం జరిగింది. ఈరోజు విజిలెన్స్ అధికారులు దీని మీద ఎంక్వయిరీ చేయడం జరిగింది. జిహెచ్ఎంసి లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు బ్యాంకు ద్వారా వేతనాలు ఇవ్వాలి ఈఎస్ఐ , పీఎఫ్ అమలు చేయాలి ఈఎస్ఐ , పిఎఫ్ కట్టని కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకూడదు. ఐదు సంవత్సరాలు కార్మికులతో పని చేయించుకొని ఈ నెల నుండి నీకు పని లేదు అని అంటే కార్మికులు రోడ్డు పాలవుతున్నారు. జిహెచ్ఎంసిలో సంవత్సరాల నుండి లాంగ్ ఆఫ్ సేంట్ ఉన్న వారి స్థానంలో ఈ యొక్క కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ గా డిమాండ్ చేస్తున్నాం ఇలాంటి అవినీతికి పాల్పడిన అధికారులపై కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్.......

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు. ఎంపీ ఓలు. మిషన్ భగీరథ ఏఈ లతో గ్రామాలలో తాగునీటి సరఫరా పై వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వేసవి కాలానికి దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా లో సమస్యలు రాకుండా అవసరమైతే ప్రవేట్ వ్యవసాయ బోర్లు లీజుకు తీసుకోవాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు వస్తే వెంటనే వనపర్తి జిల్లా అదనపు లోకల్ బాడీస్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. అంతకుముందు వనపర్తి జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ వెబ్ ఎక్స్ ద్వారా మండల స్థాయి అధికారులకు తాగునీటి సరఫరా ఎస్ డి ఎఫ్ పనులు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. వనపర్తి జిల్లా అదనపు లోకల్ బాడీస్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్. వనపర్తి జిల్లా మిషన్ భగీరథ ఏఈ మేఘా రెడ్డి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. మండల ప్రత్యేక అధికారులు. ఆర్ బ్ల్యూఎస్ ఏఈలు. ఎంపీడీవోలు. ఎంపీ వోలు. తదితరులు వెబ్ ఎక్స్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రజాగొంతుక న్యూస్ జమ్మికుంట/హుజురాబాద్

మండలంలోని చెల్పూర్-ఇంద్రనగర్ మార్గమధ్యలో ఎదురెదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం సోమవారం ఢీకొనగా వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం%ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన ఇప్పలపల్లి రవీందర్(42)ఆర్ఎంపీగా వైద్యుడిగా పనిచేస్తూ బైక్ పై హుజురాబాద్ నుండి జమ్మికుంటకు వెళ్తున్న మార్గమధ్యలో ద్విచక్ర వాహనం ఢీకొనగా గాయాల పాలయ్యాడు. స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న మార్గమధ్యలోనే మృతి చెందారని తెలిపారు. అతడికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఉప్పల్ లో 45 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజా గొంతుక/ఉప్పల్ ప్రతినిధి :



గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల ఆరవ తారీకు దాదాపు రెండు గంటల సమయంలో రామంతపూర్ లోని 20-20 హోటల్ సమీపంలో 45 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండడంతో బ్లూ కోల్ట్ సిబ్బంది చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఏడవ తారీకు ఆ వ్యక్తి చనిపోయాడని వైద్యులు సమాచారం అందించారు, ఆ వ్యక్తి గోధుమ రంగు షర్టు,నల్లని పాయింట్ ధరించి ఉన్నారని పోలీసులు తెలిపారు.

# రాకొండలో పడకేసిన పారిశుధ్యం

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

పరిష్కారం ఎక్కడ ఎంపిడిఓపట్టించుకోని అధికారులు

దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా త్రవ్విన గుంతను నేటికీ పూడ్చని అధికారులు. ఒక వైపు తమరు పత్రికా మిత్రులు గ్రామాలలో ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తెస్తే రెండు రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇస్తున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో గ్రామ పంచాయతీలకు సంభందించిన అధికారులు నిద్రా వస్థలో ఉన్నట్టా మరి ? ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ కార్యదర్శులను నియమిస్తే వారు నిర్వహిస్తున్న విధులు ఏంటి ? గ్రామాలలో నెలకొన్న సమస్యలను మండల అధికారులే పరిష్కరిస్తే గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు నిర్వహిస్తున్న విధులు ఏంటని గ్రామ ప్రజలు అంటున్నారు. ఇకనైనా స్పందించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు పేర్కొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది



జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి,

ప్రజా గొంతుక :

వనపర్తి జిల్లావనపర్తి జిల్లా కేంద్రంలోనిశాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి, అన్నారు సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్.పి రక్షిత కె మూర్తి, ప్రజావాణిలో కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారంపరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు వనపర్తి జిల్లా నలుమూలల నుండి మొత్తం ఫిరాధిదారులు 03 ఫిర్యాదిదారులు రావడం జరిగింది. 1.పరస్పర గొడవలు 02భూ తగాదా ఫిర్యాదులు రావడం జరిగింది

## మానవ హక్కులను కాపాడుకుందాం.



మండల కమిటీకి నియామక పత్రాలను అందజేసిన జిల్లా జాయింట్ సెక్రటరీ,మండలం అధ్యక్షులు.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

మానవుల కనీస హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు జిల్లా హ్యూమన్ రైట్స్ స్పెషల్ జస్టిస్ ఫర్ చేంజింగ్ ఇండియా జాయింట్ సెక్రటరీ బాలు సూరమోని. సోమవారం కొత్తూరు మండలం అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు..ఇందులో ఈ సమావేశానికి జిల్లా జాయింట్ సెక్రటరీ బాలు సూరమోని హాజరయ్యారు.ఇందులో భాగంగా కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు,సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,మానవుని జీవితంలో నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు,ఇబ్బందులు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు.కమిటీ వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి మనవంతు బాధ్యతగా చర్యలు తీసునేలా ఉండాలని సూచించారు.ఈ కమిటీ సమావేశంలో అధ్యక్షులు శంకర్ నాయక్,ఉపాధ్యక్షులు కృష్ణ బిస్వాల్, మహిళా విభాగం అధ్యక్షులు శ్రీమతి విమల రెడ్డి,ఉపాధ్యక్షురాలు పద్మ ఉన్నారు.

## బిక్కు బిక్కుమంటూన్న తల్లిదండ్రులు

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇన్చార్జి/ఏప్రిల్ 08

చిన్నంబావి మండలం లోని పలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను ఇష్ట రీతి లో నిర్వహిస్తున్నారు.కొన్ని సెంటర్ లకు వెళ్తే ఆయమ్మ లు మాత్రమే కనిపిస్తారు.అంగన్వాడీ టీచర్ లు మాత్రం మీటింగ్ లా పేరు తో పై అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ అంగన్వాడీ కేంద్రాలకు డుమ్మా కొట్టి వారి వ్యక్తి గత పనులు చేసుకుంటున్నారు.బెక్కెం గ్రామం లోని నెలబిల్క్ సెంటర్ లో మాత్రం వారం లో రెండు,మూడు, రోజులు ఆయమ్మ,మాత్రమే నిర్వహిస్తారు.టీచర్ మాత్రం విధులకు హాజరు కాదు,పత్రిక విలేకరులు,ఇంకా పిల్లల తల్లిదండ్రులు వెళ్లి సెంటర్ నిర్వహిస్తున్న ఆయమ్మ ను నిర్వాహకురాలు గురించి వివరణ అడగగా టీచర్ మీటింగ్ కు వెళ్ళింది అని చెప్పారు.పిల్లాల తల్లిదండ్రులు పిల్లలను సెంటర్ కు పంపాలంటే నిరాకరిస్తున్నారు.టీచర్ లేని సమయం లో పిల్లలకు ఏమైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వాపోతున్నారు.ఈ విషయం పై ఐసీడీఎస్ సూపర్వైజర్ అధికారిని ఆసియా బేగం,ను పత్రిక విలేకరులు వివరణ కోరగా మండలం లో రెండు సెంటర్ లకు చెందిన టీచర్ లు మాత్రం లీవ్ లో వున్నారు.వారు తప్ప మిగతా అందరూ టీచర్ లు సెంటర్ లా లోనే ఉన్నారని చెప్పారు.నేలబిల్క్ సెంటర్ గురించి తెలుపగా విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత సిత్లా నాయక్



ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కోక్యతండా కి చెందిన హలవత్ సిత్లా నాయక్ సామాన్య పేద కుటుంబంలో పుట్టినా సమాజ సేవలో డాక్టరేట్ అందుకున్నారు.ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు డాక్టర్ అవార్డు గ్రహీతగా గుర్తించి ఉగాది పురస్కారంగా ఏప్రిల్ 6 న డాక్టరేట్ పట్టాను హైదరాబాదులో అందుకున్నారు.ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారికి సిత్లా నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్



-మానవత్వం చాటుకున్నా కార్యదర్శి

-అభినందించిన ముస్లిం సోదరులు

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల కేంద్రంలో మదీనా మస్జిద్ లో పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్ ముస్లిం సోదరులకు సోమవారం ఇఫ్తార్ విందు,అన్నదానా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్,శ్రీనులను, బండి లింగం,నర్సింలు,శాలువాతో సన్మానించడం జరిగింది. చాలా సంతోషకరమైన విషయం అని చౌడపూర్ మండల ముస్లిం సోదరులు అభినందించడం జరిగింది.

## బాసుపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం




ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల పరిధిలోని బాచుపల్లి గ్రామంలో మెయిన్ రోడ్ చౌరస్తాలో ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని ఎండలు విపరీతంగా కొడుతున్నందున గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రకాంత్ ఆధ్వర్యంలో చలివేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు తను ఒక్క మాటతో ప్రతి ఒక్కరు దాహంతో వచ్చినవారు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని వారి దప్పికను తీర్చుకుంటారని ఉద్దేశంతో చలివేంద్రం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాచుపల్లి వాసులు కుందేళ్ళ నరేష్ కావాటి నర్సింలు గొల్ల కృష్ణయ్య రమేష్ రాములు విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు..

## విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన ఏఎన్ఎం ను ఆదుకోవాలి

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్**

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



రామచంద్రునిపేట ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం రేసు పార్వతి విధి నిర్వహణలో భాగంగా ప్రమాదానికి గురైంది. ప్రమాదానికి గురైన ఏఎన్ఎం ను భద్రాచలం ఐటిడిఏ అధికారులు వైద్య సేవలు అందించే విధంగా, అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు సోంది మల్లు దొర, రేసు ఆదినారాయణమూర్తి డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురైన ఏఎన్ఎం ను ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పరామర్శించారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థికి వైద్య సేవ నిమిత్తం ఈనెల 5వ తారీఖున రాత్రి 7 గంటల సమయంలో అదే పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్ ద్విచక్ర వాహనంపై ములకపాడు తీసుకు వెళుతుండగా, గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో, ద్విచక్ర వాహనం వెనుక భాగంలో ఉన్న ఏఎన్ఎం రేసు పార్వతికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో భీమవరం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పార్వతిని మూలకపాడు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు కోసం భద్రాచలంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ వైద్యం చేయించుకోగా పార్వతి ఎడమ కాలు కుడి చేయి బొటనవేలు మెడ కింద భాగంలో ఎముకలు విరిగాయని నిర్ధారణ చేసుకున్నారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగినా పార్వతిని ఆశ్రమ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు కానీ వార్డెన్ గాని ఐ టి డి అధికారులు ఏటీడీవోలు కానీ డీడీలు గాని పరామర్శించకపోగా కనీసం జరిగిన ప్రమాదంపై విచారణ జరిపించడం కూడా చేయలేదని ఆరోపించారు. ఇకనైనా జరిగిన ప్రమాదంపై ఐటిడిఏ అధికారులు విచారణ జరిపించి రేసు పార్వతికి వైద్య సేవల నిమిత్తం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్**

**ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ**



చండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ గుండ్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కురుపాటి గణేష్ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుండ్లపల్లి గ్రామంలోని నీటి ఎద్దటి సమస్య ఉన్నది.గ్రామంలోని నిధులు ఉన్న కానీ వినియోగించుకోలేని దుతి స్థితి ఏర్పడినది.ప్రత్యేక అధికారి విధులకు హాజరు కాలేకపోవడం వల్లనే ప్రజలు ఇబ్బంది పడుతున్నాన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో గ్రామస్తులు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున తక్షణమే అధికార యంత్రాంగం ఇక్కడ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## పెళ్లి వేడుకల్లో కత్తిపోట్ల కలకలం

**- తాగిన మైకంలో రెచ్చిపోయిన ఇద్దరు వ్యక్తులు**

**- వరుడితో సహా ఐదుగురికి తీవ్ర గాయాలు**

ప్రజాగొంతుక: ఏప్రిల్ 08: చెన్నూరు



పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీలో తాగిన మైకంలో కత్తులతో దాడి చేసిన ఘటన కలకలం సృష్టించింది. ఆదివారం రోజున ఎమ్మెల్యే కాలనీకి చెందిన నెన్నెల కిరణ్ పెళ్లి రిసెప్షన్ వేడుకలో రాత్రి సుమారు 11గంటల ప్రాంతంలో అదే కాలనీ కి చెందిన ఆకుల సంజీవ్, పందుల సమ్మయ్య అనే ఇద్దరు వ్యక్తులు తాగిన మత్తులో పందెంకోడి కత్తులతో విచక్షణారహితంగా జరిపిన దాడిలో పెళ్ళికొడుకు కిరణ్ తో పాటు మరో ఐదుగురికి తీవ్ర గాయలయ్యాయి. నెన్నల కిరణ్, చింతకింది చరణ్ ఇరువురి పరిస్థితి విషమించగా కుటుంబసభ్యులు హుటాహుటిన మేలైనా వైద్య నిమిత్తం కరీంనగర్ తరలించారు. సంఘటనా స్థలానికి జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు సందర్శించి, దాడికి పాల్పడిన సంజీవ్ తన మేన కోడలు పాతర్ల కార్తీక్ అనే యువకుడితో చనువుగా మాట్లుడుతున్న క్రమంలో కోపోద్రిక్తుడు అయిన సంజీవ్ సమ్మయ్య అనే మరో వ్యక్తితో కలిసి పెళ్లి వేడుకల్లో కోడిపుంజుకు కట్టే కత్తులతో దాడికి పాల్పడగా, పెళ్లి కొడుకుతో సహా పలువురికి తీవ్ర గాయలయ్యాయని, దాడికి పాల్పడిన ఇరువురిని అదుపులోకి తీసుకొని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

## పెంబర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు



ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సోమవారం సాయంత్రం మండలంలోని పెంబర్తి గ్రామంలో రంజాన్ మాస ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ పెంబర్తి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ శాఖ అద్యక్షుడు బంద్రు సిద్దులు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు.ప్రతి ఒక్కరూ సోదరభావం తో మెలగడానికి పండుగలు తోడ్పాటు అందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు గోదల వంశీధర్ రెడ్డి,గొలుసుల దుర్గేష్,జనగామ మండల ఉపాధ్యక్షులు సంకటి యాదగిరి,జనగామ మండల సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ బుర్రి కరుణాకర్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అంబాల సంపత్,బుర్రి మహేందర్,యూత్ కాంగ్రెస్ నాయకులు బస్వరాజ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చోటే బాబా ఇంట్లో ఇఫ్తార్ కు మంత్రి తుమ్మల





ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం


రంజాన్ నెల ఉపవాసల పర్వదినాన్ని పురస్కరించుకొని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనారిటీ సీనియర్ నేత చోటే బాబా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు ఇతర మైనారిటీ పెద్దలు. ఈ కార్యక్రమంలో నాయకులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ రాయల నాగేశ్వరావు సాదు రమేష్ రెడ్డి మిక్కిలినేని నరేందర్ తుపాకుల ఎలగొండ స్వామి నాగండ్ల దీపక్ చౌదరి గారు కమతం రామకృష్ణ ఎండి హుస్సేన్ ఎండి అశ్రిఫ్ కార్పొరేటర్ కమర్తపు మురళి బాణాల లక్ష్మణ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు..

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి**

**సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం







జనగామ జిల్లా అచ్చన్నపేట మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి,


సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి లు

తెలుగు క్రోది నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి శ్రీ కోధి నామ సంవత్సరం ప్రారంభం కానున్న సందర్భంగా కొత్త సంవత్సరంలో మండల ప్రజలందరికీ మంచి జరగాలని,వారు అనుకున్న కోరికలునేరవేరాలనిఆకాంక్షించారు.ముఖ్యంగా సమృద్ధిగా వానలు కురిసి, రైతుల కుటుంబాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అన్నారు. అదేవిధంగా వచ్చే ఏడాది కాలం కలిసి రావాలని అభిలాషించారు. అలాగే కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధిస్తుందనితెలియజేశారు.దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరినారు.

# ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి


**- ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యాధికారికి వినతి**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



స్థానిక జనగామ లో ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల పేరుతో అక్రమంగా అడ్మిషన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏబీవిపి జనగామ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యాధికారికి వినతి ఇవ్వడం జరిగింది.తదనంతరం ఎబీవీపి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ జనగామలో ఆల్ఫోర్స్ కళాశాల పేరుతో అడ్మిషన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆ యొక్క కళాశాలకు ఎలాంటి పర్మిషన్ లేకుండా అలాగే కళాశాలకు సంబంధించి భవనం కూడా ఎక్కడుందో తెలియకుండా అడ్మిషన్ ఫార్మ్స్ తో పలు పాఠశాలల్లో ప్రచారం చేస్తు తల్లిదండ్రులని మోసం చేస్తున్నారని అన్నారు.జనగామలోని ఉన్నటువంటి పేద మధ్యతరగతి విద్యార్థులకు అలాంటి పెద్ద పెద్ద కార్పొరేట్ కళాశాలలో చదివించే అంత స్తోమత వారి తల్లిదండ్రులకు లేదని అన్నారు.ఇలాంటి కళాశాల జనగామలో రావడం వల్ల ఇక్కడున్నటువంటి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కళాశాలలు మూసివేయాల్సిన పరిస్థితి కి దారి తీస్తుందని అన్నారు.అలాంటి కళాశాలలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు నిరుద్యోగం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు.కావున అలాంటి కార్పొరేట్ కళాశాలలకు పర్మిషన్ ఇవ్వకూడదని అన్నారు.దీనిపై ఇంటర్ విద్యాధికారి స్పందించి వారికి కూడా ఇప్పటివరకు ఎలాంటి సూచనలు ఆల్ ఫోర్స్ కళాశాల నుండి ఇవ్వలేదని అన్నారు.అలాగే దీనిపై వారు కూడా పూర్తిగా తెలుసుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్,మహేందర్,గణేష్ ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి



తొర్రూరు ఏప్రిల్ 8(ప్రజా గొంతుక )

బ్రాహ్మణ సామాజిక వర్గ సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ తెలిపారు.బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ఉగాది పంచాంగంను సోమవారం డివిజన్ కేంద్రంలో సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ....

బ్రాహ్మణుల సంక్షేమం దిశగా ఒక బహుముఖ వ్యూహంతో ప్రభుత్వాలు ముందుకు వెళ్లాలన్నారు.వైదిక విద్యకు ప్రోత్సాహం,ఆధ్యాత్మిక భావనలను పెంపొందించే వారికి,సంప్రదాయలు కాపాడే వారికి,ఆధ్యాత్మిక రచనలు చేసే వారికి ప్రోత్సాహం దక్కాలన్నారు.పేద బ్రాహ్మణ విద్యార్థులనైపుణ్యాభివృద్ధికి,స్వయం ఉపాధికి తోడ్పాటు అందించాలన్నారు.ధర్మ సంరక్షణకు, బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వపరంగా చేయూత అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో బోప్వా జిల్లా అధ్యక్షుడు అన్నావజ్జుల రాంబాబు,బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు ఓలేటి లక్ష్మణాచార్యులు,చైతన్య శర్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



తొర్రూరు ఏప్రిల్ 8(ప్రజా గొంతుక )

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అనీ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు అన్నారు.మండల మండలంలోని వెలికట్ట శివారు శ్రీనివాస గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు.రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,ముత్తినేని సోమేశ్వరరావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,కౌన్సిలర్లు భూసాని రాము,నర్కూటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, చాపల బాపురెడ్డి,విజయ పాల్ రెడ్డి,పెదగాని సోమయ్య,ప్రసాద్ రెడ్డి,బిక్షం గౌడ్,జలకం శ్రీనివాస్,నరేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్, అశోక్ రెడ్డి,శ్రావణ్ కుమార్, ధరావత్ సోమన్న,దొంగరి శంకర్, అనిల్, కుషాల్, నల్లపురాజు,ముద్దసాని సురేష్,నర్సయ్య,మనోహర్,కిషన్ యాదవ్,సురేందర్,అనిల్, వరప్రసాద్,వెంకన్న యాదవ్,రాజేష్,దేవుడు,వినోద్ కుమార్,మహేష్ యాదవ్,కుమార్,ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించండి



### - భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగరాలి
### - భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎం.డి జహంగీర్ పిలుపు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని,పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలంటే భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న తనను జనగామ నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.సోమవారం రోజున జనగామ పట్టణంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి ఎం.డి జహంగీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి,ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశ పెట్టడం కోసం బీజేపీ కృషి చేస్తుందని,దీని ద్వారా కుల,మత, ప్రాంత విద్వేషాలు సృష్టిస్తుందన్నారు.సీపీఎం అంటేనే అభివృద్ధి అని పార్లమెంట్ ఎన్నికలో సీపీఎం పార్టీని గెలిపించాలని కోరారు.సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం ప్రజలందరికీ సిపిఎం చేసిన పోరాటాలు తెలుసునన్నారు.సిపిఎం పోరాటాల ఫలితంగా పేదలకు భూములు,ఇండ్ల స్థలాలు సాధించిపెట్టారన్నారు నేడు ప్రజలు వాటిని అనుభవిస్తురన్నారు. జనగామ నియోజకవర్గంలో ప్రజల కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన 2009 ఎన్నికల నుండి సిపిఎం పోటీ చేస్తుందన్నారు.అందుకే నిరంతరం నిజాయితీగా,నికరంగా,అవినీతికి తావులేకుండా ప్రజాసమస్యలపై పోరాడే సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నారని, అందుకు జనగామ నియోజకవర్గం ప్రజలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడే అభ్యర్థిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు,ఇర్రి అహల్య,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి,జోగు ప్రకాష్,సుంచు విజేందర్,పార్టీ సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్,ప్రజాసంఘాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్రైత శకం 46 యుగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ :

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి ఆశిస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో వెలువడ్డ యుగాది క్యాలెండర్ ను జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరం మొదలు యుగాది నుండే మొదలు అవుతుంది అని యుగాది నుండే మొదలు అయ్యే క్రోధి నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ ను ప్రతి యొక్కరు ఇంటిలో వుంచుకోవాలి అని కోరారు.ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం,తెలుగు పండుగల విశిష్టత,మరియు తెలుగు నెలల విశిష్టత,త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారు.తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు.ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

### - మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

తొర్రూరు( ప్రజా గొంతుక )

బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ అని,పార్టీ నేతల పై వచ్చిన అవినీతి ఆరోపణలు ఆ పార్టీ పతనానికి కారణమవుతున్నాయని మరియు కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని మాజీ డిప్యూటీ సీఎం,స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కడియం శ్రీహరి పాల్గొని ప్రసంగించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి లతో కలిసి కడియం శ్రీహరి మాట్లాడుతూ తాను అవకాశవాదిని కాదని తనని అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, తాను టిడిపిలో కలిసి పనిచేశామని, ఆ చనువుతోనే సీఎం కలిసి పని చేద్దామని కాంగ్రెస్ లోకి ఆహ్వానించాడని తెలిపారు. కాంగ్రెస్ పెద్దల ఆహ్వానం మేరకే నేను మా కుమార్తె కడియం కావ్య పార్టీలో చేరామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం అన్ని ప్రాంతాల్లో కొనసాగిందని, తనపై ఎలాంటి ఆరోపణలు లేకపోవడం వల్లనే ఆ కొద్దిపాటి మెజారిటీ తోనైనా గెలవగలిగానని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి అనేకమంది నాయకులు పార్టీని వీడినా రాని విమర్శలు తనపై వచ్చాయన్నారు. నిన్నటి వరకు తనతో ఉన్నవారే పార్టీ వీడగానే బురద చల్లుతున్నారని తెలిపారు. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరగడం సహజమేనని తెలిపారు.

ప్రతిపక్షంలో ఉంటే నియోజకవర్గ సమస్యలు పరిష్కరించలేనని గుర్తించానన్నారు.ఎర్రబెల్లి మనవరాలు వయసు ఉన్న అమ్మాయిపై ఓడిపోవడం సిగ్గుచేటన్నారు. ఓడిపోయే పార్టీ నుంచి పోటీ చేయడం తగదని బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఆఫర్ ను వద్దనుకున్నామని తెలిపారు. బీజేపీ మతోన్మాదాన్ని అడ్డుకోవడం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి భారీ మెజారిటీ ఇచ్చిన మాదిరిగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు నియోజకవర్గం నుంచి మంచి మెజారిటీ ఇవ్వాలన్నారు.నా బిడ్డ ను వరంగల్ ప్రజల చేతుల్లో పెడుతున్నానని... ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలన్నారు కడియం కావ్యను గెలిపించుకోవడం చారిత్రక అవసరమన్నారు. బీజేపీ అధికారాన్ని అడ్డుకోవాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలన్నారు.

ఝాన్సి రెడ్డి కుటుంబంతో 15 సంవత్సరాల అనుబంధం ఉందని,ఒక్కసారిగా పాలకుర్తిలో ప్రభంజనం సృష్టించారన్నారు.అందరి చూపు పాలకుర్తి నియోజకవర్గం పై తిప్పుకున్నారన్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ డోర్ తెరవక ముందే పాలకుర్తి లో బిఆర్ఎస్ ను ఖాళీ అవుతుందన్నారు. ఎంతో మంది టచ్ లో



ఉన్నారని. చేర్చుకునే టైం వచ్చిందన్నారు. ఊరూరా చేరికలను నిర్వహిస్తామని, నియోజకవర్గాన్ని కాంగ్రెస్ మయం చేస్తామన్నారు. అవాస్తవ ఆరోపణలను ఎక్కడికక్కడ తిప్పికొట్టండి సోషల్ మీడియాను విరివిగా వాడుకోవాలన్నారు.ఈ సమావేశంలో మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, ముత్తినేని సోమేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,కౌన్సిలర్లు భూసాని రాము,నర్కూటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, చాపల బాపురెడ్డి, విజయ పాల్ రెడ్డి,పెదగాని సోమయ్య,ప్రసాద్ రెడ్డి,బిక్షం గౌడ్,జలకం శ్రీనివాస్, నరేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్, అశోక్ రెడ్డి,శ్రావణ్ కుమార్, ధరావత్ సోమన్న,దొంగరి శంకర్,అనిల్, కుషాల్, నల్లపురాజు,ముద్దసాని సురేష్,నర్సయ్య,మనోహర్,కిషన్ యాదవ్,సురేందర్,అనిల్, వరప్రసాద్,వెంకన్న యాదవ్ ,రాజేష్,దేవుడు,వినోద్ కుమార్,మహేష్ యాదవ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు
## ఉపాధి హామీ పనులనువినియోగించుకోవాలి



### -గ్రామ కార్యదర్శి కొర్రు రాజారాం

ప్రజా గొంతుక /శాయంపేట /08/04/24

హనుమకొండజిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో చిర్రాకుంటలో జరిగే ఉపాధి హామీ పనిని పరిశీలించి షెడ్ నెట్ మరియు వాటర్ క్యాన్లు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ నాలుగు గంటలు కొలతల ప్రకారం పనిచేస్తే ప్రతికూలికి 300 రూపాయలు చొప్పున వారి యొక్క అకౌంట్ లో ప్రభుత్వ తరుపున జమ చేయడం జరుగుతుంది మరియు జాబు కార్డు కలిగిన వారు ఉపాధి పనికి రావలెను ఒకవేళ వంద రోజులు పనిలో గనక హాజరుకానిచో జాబ్ కార్డు నుండి వారి యొక్క పేరును తొలగించడం జరుగుతుంది కావున గ్రామంలోని జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి పనికి హాజరు కావాలని కూలీలకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్, మేటి సాంబరాజు, కూలీలు పాల్గొన్నారు.

# ఎన్ని'కల' క్రోధి

%ఎన్ని'కల' క్రోధికాలచక్రం గిర్రున తిరుగుతోంది. కాలగమనంలో మరో తెలుగు ఏడాది కరిగిపోయింది. 'శోభకృత్'కు వీడ్కోలు చెబుతూ కొత్త ఆశలు.. కొంగొత్త ఊసులతో నేటి ఉగాది పర్వదినాన 'క్రోధి'నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నాం. తెలుగు వత్సరానికి ఆహ్వానం పలుకు తున్న వేళ.. తీపి, పులుపుల మకరందం జీవితంలో అందరూ ఆస్వాదించాలి. క్రోధి నామలో ప్రవేశిస్తున్న వేళ దేశంలో సార్వత్రిక ఎన్నికలు, మరో నాలుగురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల 'వేడి' సుస్రుమంటోంది. అత్యాధునిక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు, ఆధునిక సౌకర్యాలు అందివచ్చినప్పటికీ, దేశ తొలిసార్వత్రిక ఎన్నికల తరువాత మళ్లీ అంతటి సుదీర్ఘ(44రోజుల) ఎన్నికల ప్రక్రియలో దాదాపు97కోట్ల మంది ఓటర్లు తమ నేతల భవిష్యత్తుని నిర్ణయించే బటన్ నొక్కనున్నారు. అందుకే ఎన్ని'కల' బరిలో దిగిన నేతలంతా కొత్త పంచాంగంలో రాశిఫలాలను చూసుకుంటూ%ా% ఉగాది పచ్చడిని ఇష్టంగా ఆస్వాదించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రోధి నామ సంవత్సరం ఎవరికి క్రోధమో.. ఎవరికి లాభమో మరి?

ఏటా ఉగాది రోజున పంచాంగ శ్రవణం పరిపాటే అయినా%ా% ఈ ఏడాది మాత్రం దానికి మరింత ప్రత్యేకత చేకూరనుంది. గ్రామాల్లో, మండలాల్లో, నియోజకవర్గంలో నాయకులు తాము బలపరుస్తున్న అభ్యర్థుల భవిష్యత్‌పై పంచాంగ బలాలను చూపించుకోనున్నారు. పంచాంగ శ్రవణం పార్టీల ఆధ్వర్యంలో జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం ప్రచారం చేసుకోవడం రెండు జరిగిపోతాయని నాయకులు దూర దృష్టితో వ్యవహరిస్తున్నారు. జన్మ నక్షత్రాలు, రాశుల ఆధారంగా వారి భవిష్యత్ తెలుసుకోనున్నారు. మంచి ముహూర్తంలో తమ నేతలతో నామినేషన్‌లు వేయించి 'క్రోధి' అందించే విజయాల కోసం నాయకులంతా ఎదురు చూస్తున్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడి తిని, పంచాంగాన్ని విని రాశిఫలితాలను తమకు అనుకూలంగా "మలుచుకుంటూ"%ా% భవిష్యత్ ఆశలతో.. కొత్త ఊసులతో నేతలంతా పార్లమెంట్‌లో అడుగు పెట్టాలని లక్ష్యంతో ప్రచారంలో పరుగులు తీస్తున్నారు.



గెలుపు లక్ష్యంతో ఎవరికి వారు పోటీ పడుతున్నారు. కానీ ఓటరు మారాజు ఎవరిని దీవిస్తాడో పంచాంగ పఠనం చేసే వేదమూర్తులకు అంతుచిక్కడం లేదు. ఉగాది పర్వదినం పూట.. రాశిఫలాల వారిగా రాజపూజ్యాలు, అవమానాలు, ఆదాయాలు, వ్యయాలు%ా% ఎలా ఉన్నా ఎన్నికల రోజు తరుముకొస్తున్న వేళ.. తమ రాజపూజ్యాన్ని పెంచుకోవడానికి %ా%ఉగాది పూట ప్రచార పంచాంగాన్ని వినిపించనున్నారు నేతలు. ఎవరికి వారు గెలుపు ధీమాతో ప్రచారాన్ని సాగిస్తున్నారు. తీపెవరికో, చేదెవరికో, వగరు, కారం ఫలితాలు ఎలా వస్తాయో వేచిచూడాలి.

ఉగాది కవిసమ్మేళనంలో కవులు, రచయితల వాడే భాషను బట్టి, వాటి అర్థాల స్పష్టతను బట్టి వారి మనోగతాన్ని గుర్తించవచ్చు. కానీ, మన రాజకీయ నాయకులు ఉపన్యాసాల్లో చెప్పే మాటలకు అర్థాలు ఏ డిక్షనరీల్లోనూ దొరకవు. వాటికి పర్యాయపదాలూ వుండవు. సామాన్యులకు మాటలు, సంపన్నులకు మూటలు కట్టబెట్టడం మన పాలకులకు వెన్నతో పెట్టిన విద్య. 'ఎన్ని ఓట్లు వచ్చాయన్నదే లెక్కకాని, ఎంత సారా ఖర్చయిందన్నది లెక్క కాదే' అంటారు రావిశాస్త్రి. ఏదోవిధంగా అధికారం దక్కించుకోడమే వారి లక్ష్యం. ఎన్నికల్లో ప్రజలకు ఎన్నెన్నో వాగ్దానాలు చేసి, ఎన్నికల తర్వాత గాలికొదిలేసిన అనేక రాజకీయ పార్టీలను చూస్తున్నాం. ఎన్ని వాగ్దానాలు చేసినా, వాటికి చట్టబద్ధత వుండదు కనుక ఇబ్బడిముబ్బడిగా హామీలిస్తూనే వుంటారు. 'ఎన్నికలలో ఎన్నికలలో?/ ఒక్క చేపకై ఎన్ని వలలో' అని బాపురెడ్డి అన్నట్టుగా%ా% మాటలతో, ప్రలోభాలతో మభ్యపెడుతూనే వుంటారు. ప్రతి రాజకీయపక్షానికి తన సిద్ధాంతాలకు అనుగుణమైన లక్ష్యాలు వుంటాయి. ఆ లక్ష్యసాధనకు ఉపకరించే కార్యక్రమాలను రూపొందించు కుంటారు. వాటిని ప్రజలకు వివరించి, అధికారం ఇమ్మని కోరుకునే పార్టీలు కొన్నే. దేశంలోని అనేక రాష్ట్రాలలో పాలక పార్టీలన్నీ తమ మ్యానిఫెస్టోలను పథకాల చుట్టూనే తిప్పుతున్నాయి. బీజేపీ మరో రెండడుగులు ముందుకేసి ఒక చంకలో కార్పొరేట్ శక్తులను, మరో చంకలో మతాన్ని అంటిపెట్టుకొని భారత్ వెలిగిపోతోందంటూ ప్రచారం చేస్తోంది. మరోవైపు సంక్షేమ పథకాల పట్ల బాహాటంగానే తన వ్యతిరేకతను ప్రదర్శిస్తోంది. 'మాన్పగలిగితి కత్తికోతలు,/ మాన్ప వశమే, మాట కోతలు?/ కత్తి చంపును, మాట వాతలు/ మానవేనాడున్' అంటారు గురజాడ. మాటలు మూటలు గాలిలో కలిసిపోగా, ప్రపంచ ఆకలి సూచీలో, నిరుద్యోగం వంటి అనేక విషయాల్లో భారత్ అథమ స్థానంలో వుందని లెక్కలు చెబుతున్నాయి.

మట్టిగుర్రాన్ని నమ్ముకుని ఏట్లోకి దిగిన చందంగా మారింది దేశం పరిస్థితి. అందుకే కొత్త ఏడాది ఓటరు కొంగొత్త ఆలోచన చేయాలి. ఎన్నికల బరిలో నిలిచిన నేతల ఆదాయాలను, వ్యయాలను గమనిస్తూ.. ఎవరిపై క్రోధం ప్రకటించాలో.. ఎవరికి రాజయోగం కల్పించాలో యోచించాలి.